నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
08.12.2025

# మన ఊరికి కొత్త దారులద్దే నాయకత్వం



- బాట్ గుర్తు ఒక అభివృద్ధి గుర్తు!
- గూడ సాయిప్రియాంక కిషన్ రెడ్డి

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**

**డిసెంబర్ 7 :**

బ్రాహ్మణపల్లి ప్రజల ఆశలకు కొత్త రూపం బాట్ గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా గూడ సాయి ప్రియాంక కిషన్ రెడ్డి ముందుకు వచ్చారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, నీటి ఇబ్బందులు, రహదారి అభివృద్ధి, విద్య ప్రతి కుటుంబం ఎదుర్కొంటున్న చిన్న పెద్ద సమస్యలన్నింటినీ దగ్గరగా గమనించి, వాటిని పరిష్కరించాలన్న నిజమైన మనసుతో ప్రజల ముందుకు వచ్చిన నాయకురాలు సాయి ప్రియాంక."శాసనాధికారం కాదు సేవాధికారం కావాలి" అనే నమ్మకంతో గ్రామంలో నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు తీసుకురావడం, మహిళల స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, వృద్ధులు విద్యార్థులు రైతులకు అండగా నిలవడం ఆమె లక్ష్యం.ప్రతి ఇల్లూ అభివృద్ధి వైపు ముందుకు సాగాలని,ప్రతి యువకుడికి గౌరవప్రదమైన అవకాశాలు రావాలని, గ్రామం మొత్తం ఒక కుటుంబంలా మారాలని సంకల్పంతో బ్రాహ్మణపల్లి కోసం కష్టపడటానికి సిద్ధమైన గూడ సాయి ప్రియాంక కిషన్ రెడ్డి బాట్ గుర్తుకు మీ ఓటు మీ ఆశీర్వాదాన్ని కోరుతున్నారు.బాట్ గుర్తు ఒక అభివృద్ధి గుర్తు!



# బలిదానాలు వద్దు - బరిగీసి కొట్లాడుదాం

- స్వర్ణకార సంఘం జిల్లా కన్వీనర్ ధర్మవరం బ్రహ్మం.

**కామారెడ్డి జిల్లా ప్రతిని:ధి నీలగిరి వార్త:**

బలిదానాలు వద్దు.. బరిగీసి కొట్లాడుదాం..సిద్దిపేట స్వర్ణకార సంఘం జిల్లా కన్వీనర్ ధర్మవరం బ్రహ్మం..సాయి ఈశ్వర్ చారి మృతి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ...తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారి, తాజా బీసీ ఉద్యమంలో సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానాలు విశ్వబ్రాహ్మణ సమాజానికి తీరని దుఃఖాన్ని మిగుల్చాయని స్వర్ణకార సంఘం జిల్లా కన్వీనర్ ధర్మవరం బ్రహ్మం ఆవేదన వ్యక్తం చేశారు. సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానానికి సంతాపంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం నాయకులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బలిదానాలు వద్దు.. బరిగీసి కొట్లాడుదామన్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో ముందుకు వచ్చి బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. బీసీల న్యాయ మైన డిమాండ్ కు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటోజు బ్రహ్మం, గాలయ్య, జగత్ చారి, అచ్చుల రాజు, సూర్యం, నారోజు రత్నం, అనంతోజు నరసింహ చారి, అనంతోజు నాగరాచారి, గోనెపల్లి దయాకర చారి, కల్లెపెల్లి మహేష్, పవన్, మోహన్, నరేందర్, సూర్య ప్రకాష్, మణికంఠ, మరియు స్వర్ణకార సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వీరస్వామితో అభివృధి జరుగుతుంది - సొతుకు సుదర్శన్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నిలిచిన కడారి వీరస్వామిని అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సొతుకు సుదర్శన్ కోరారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తు పై పోటీ చేస్తున్న కడారి వీరస్వామికి మద్దతుగా ఆదివారం మంచిర్యాల జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేసినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతు కడారి వీరస్వామి కాంగ్రెస్ పార్టీలో నలుబై ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేశారని ఎన్నికల్లో వీరస్వామిని గెలిపిస్తే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణల సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తాడని పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి, ఆయన తనయులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అనుచరుడిగా సేవలు అందించారన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కదలి శ్రీనివాస రావు, పోలు శ్రీనివాస్, లూథర్, బిదునూరి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో కుటుంబరాజకీయాలహాట్‌ఫైట్!





- యాదాద్రి జిల్లా బీబీనగర్ పంచాయతీలో వినూత్నఘటన
- భర్తతోపాటు భార్యకూడా పోటీలో!ఇద్దరిపేర్లతో బ్యాలెట్ పేపర్?
- శ్రీరాంనగర్ గ్రామ పంచాయతీలో మామా కోడళ్ల మధ్య పోటీ
- బోడబండతండాలో కాంగ్రెస్ ఫ్లెక్సీలు అధికారపార్టీ ఎన్నికలఉల్లంఘన
- నాగర్?కర్నూల్ ఎన్నికలబహిష్కరణ రిజర్వ్‌డ్ జనాభాలేనిపరిస్థితి.






**చెన్నూరిఅన్వేషి**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు ఎన్నో విచిత్ర పరిణామాలకు వేదికగా మారాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పంచాయతీలో ఒక వినూత్న ఘటన చోటుచేసుకుందిసర్పంచ్ పదవిని గెలుచుకోవాలంటే తనతో పాటు తన భార్య కూడా పోటీలో ఉండాలని జ్యోతిష్య సలహా రావడంతో స్థానిక అభ్యర్థి నారగోని మహేష్, తన సతీమణి నారగోని శ్రీలతకూ నామినేషన్ దాఖలు చేయించారు. శనివారం విడుదలైన నమూనా బ్యాలెట్ పేపర్‌పై భార్యాభర్తలిద్దరి పేర్లు కన్పించడంతో గ్రామస్థులు ఆశ్చర్యానికిగురయ్యారు ఈ సెంటిమెంట్ మహేష్‌కు విజయాన్ని అందిస్తుందా లేదా? అనేది ఫలితాలు వెలువడే వరకు మిస్టరీగానే ఉంది.

**శ్రీరాంనగర్ గ్రామ పంచాయతీలో మామా-కోడళ్ల మధ్య పోటీ**

ఇక జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరాంనగర్ పంచాయతీ లో రాజకీయ పోటీ కుటుంబంలోనే హోరాహోరీగా మారింది. 253 మంది ఓటర్లున్న ఈ చిన్న పంచాయతీలో మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి సత్యనారాయణ, అతని కోడలు రాధిక నేరుగా సర్పంచ్ పదవికి బరిలో ఉన్నారు. మొదట సత్యనారాయణ కుమారుడు శ్రీరామ్ కూడా పోటీకి దిగినా, నామినేషన్ ఉపసంహరణ సమయంలో ఆయన తప్పుకోవడం తో పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. వీరితో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు కూడా మెదానంలో ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన మామా-కోడళ్ల మధ్య నేరుగా పోటీ నెలకొనడంతో ఈ ఎన్నికలు స్థానికంగా పెద్ద చర్చనీయాం శమయ్యాయి

**బోడబండ తండాలో కాంగ్రెస్ ఫ్లెక్సీలు యథేచ్ఛగా పార్టీ ఎన్నికల ఉల్లంఘన**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీ కాంగ్రెస్ మద్దతుదారులు పంచాయతీ ఎన్నికల్లో యథేచ్ఛగా ఎన్నికల కోడ్ నియమావళిని ఉల్లంఘిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు.విపక్ష పార్టీల ఆరోపణలకు బలం చేకూర్చే విధంగా కొల్లాపూర్ మండలం బోడబండ తాండ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ బరిలో ఉన్న మేనావత్ రాముడు నాయక్ ఫ్లెక్సీ దర్శనమిచ్చింది. అధికారంలో ఉన్నామని ఎన్నికల కోడ్ తమకు వర్తించదని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టంగా తెలిపేందుకే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారులైన సర్పంచ్ అభ్యర్థులపై, సానుభూతిపరులపై కాంగ్రెస్ బెదిరింపులకు దాడులకు తెగబడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.ఎన్నికల ముందు ఇచ్చిన దొంగ హామీలపై ప్రజలు ఓటు రూపంలో తిరగబ డుతున్నారని స్పష్టంగా తెలియడంతోనే అధికార కాంగ్రెస్ మద్దతు దారులైన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ను ఉల్లం ఘిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ఆరో పించారు. బోడబండ తండా గ్రామపం చాయతీ లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు వివరణ కోరగా ఫ్లెక్సీ ఏర్పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందో రాదో తెలియదని, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకుంటానని తెలిపారు. ఎన్నికల ఉల్లంఘన జరిగిందని భావిస్తున్న బోడ బండ తాండ గ్రామపంచాయతీకి గ్రామ కార్యదర్శిని పంపించి వివరాలు తెలుసుకుంటానని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడైన సర్పంచ్ అభ్యర్థి మేనావత్ రాముడు నాయక్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని బోడ బండ తండా సర్పంచ్ అభ్యర్థి, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.

**నాగర్ కర్నూల్ ఎన్నికలబహిష్కరణ**

**రిజర్వ్‌డ్ జనాభా లేని పరిస్థితి.**

నాగర్?కర్నూల్ జిల్లాలో పలు వార్డుల్లో పోటీకి అభ్యర్థులే లేని పరిస్థితి. రిజర్వ్‌డ్ సామాజికవర్గ జనా భా లేక వింత పరిస్థితి.దీనికి నిరసనగా నాలుగు పంచాయతీల్లో ఎన్నికల బహిష్క రణ. పంచాయతీ ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఓ వింత సంఘటన వెలుగు చూసింది. నాగర్?కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని పలు? పంచాయతీలకు మూడో విడతలో నిర్వహించే ఎన్నికలను ప్రజలు బహిష్కరించారు. వివరాల్లోకి వెళితే, నాగర్?కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లక్ష్మాపురం (బీకే), వంగు రోనిపల్లె, కల్లులోనిపల్లె, ప్రశాంత్?నగర్? పంచాయతీలకు మూడో విడతలో నిర్వహించే ఎన్నికలను ప్రజలు బహిష్కరించారుఆ పల్లెల్లో గిరిజనులు లేకున్నా ఏజెన్సీ నిబంధనల ప్రకారం సర్పంచి స్థానాలను గిరిజనులకే కేటాయించాల్సి వచ్చింది. ఎనిమిదేసి చొప్పున వార్డులున్న ఈ గ్రామాల్లో సర్పంచి స్థానాలతో పాటు నాలుగేసి వార్డులు గిరిజనులకు, మిగిలిన వార్డులు గిరిజనేతరులకు కేటాయించారు. అయితే ఈ గ్రామాల్లో గిరిజనులే లేకపోవడంతో ఆ స్థానాలు ఎప్పుడూ ఖాళీగానే ఉంటాయి.

# గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమం





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు బజార్ఘట్ రమేష్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంను అంబేద్కర్ భవన్ లో నంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు. రిజర్వేషన్లు కల్పించటంతో చాలా మంది విద్యా, రాజకీయాలు, వైద్యరంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. భవనంను అన్ని వర్గాల ప్రజల అధికార సమావేశాలకు, అభివృద్ధికి అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ కిట్స్ ను బహుమానంగా ప్రకటించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ కోలా ప్రసాద్ , హైకోర్టు అడ్వకేట్ రాజేశ్వర్ రావు, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, మాలాద్రి లు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన పుట్టుక నుండి మరణం వరకూ సమాజం లో ఉన్న అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేశారు అంటూ స్ఫూర్తివంతమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, అడ్వైసర్ డాక్టర్. ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ రంగుల ప్రవీణ్, ట్రెజరర్ సందీప్ , వైస్ ప్రెసిడెంట్ పీ. ఆనంద్, జాయింట్ సెక్రెటరీ, పీ. ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్, సలహాదారులు వెంకటేష్ , నర్సింహా, తుకారాం, దస్తగిర్, ఎజాస్, యేసు, రాములు, దేవ ప్రసాద్, గండయ్య, ఎర్రోళ్ల నర్సింహ, ఎర్రోళ్ల ఆనంద్ , తలారి నర్సింలు , అరుణ్ రాజ్ కొండేటి ,జనచైతన్య అసోసియేషన్ మహిళా సభ్యురాళ్ళు , స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ తాత్త్వికంలో 'బౌద్ధమతం' ప్రాపంచికత

## బౌద్ధం హేతు భౌతికవాద భావనలు

బౌద్ధం హేతువాద భావనలపై నిర్మించ బడింది. బౌద్ధం పూర్తిగా భౌతిక వాదంపై నిల బడింది. మాయలను, అతీంద్రియ శక్తులను పూర్తిగా నిరాకరించింది. మానవతీతమైన దైవశక్తిని తిరస్కరించింది. మానవుని కేంద్రంగా చేసుకొని సమాజం సజావుగా నడవడానికి మనిషి ఆనందంగా జీవించడానికి ఒక ప్రాపంచిక దృక్పథాన్నిఅందించింది బౌద్ధం. ఆత్మ, పరమాత్మ మోక్షం లాంటి విషయాలను పక్కన పెట్టింది. బహుజనుల హితం కోసం,బహుజనుల సుఖం కోసం ధర్మాన్ని బోధంచాలని బుద్ధుడు తన శిష్యులను కోరాడు.

### బౌద్ధం సమతా భావం

బౌద్ధంలో మరొక సుగుణం సమతాభావం.సమతా వాదం ఇరవై శతాబ్దంలో వచ్చిన భావన,బుద్ధుడు 3500 సంవత్సరాల క్రిందటే సమతావాద భావాలను ప్రవే శపెట్టాడు. స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలను గాని, పేదరికాన్నిగాని,అగ్రవర్ణ నిమ్నవర్గ మనే అంతరాలుగాని చూడలేదు. అలాంటి బేధభావాలు లేకుండా తన సంఘంలో చేరేవాందరిని సమానంగా చూశాడు. అందరిని చూడమన్నాడు. అందువల్లనే తాలి బౌద్ధాన్ని ఆదిమ కమ్యూని జమని చరిత్రకారులు భావిస్తారు.ఈ ప్రపంచం శాశ్వతం కాదని, ప్రపంచంలో ప్రతిదీ మార్పు చెందుతుందని బుద్ధుడు చెప్పాడు.ఈ విషయాన్నేమార్క్స్ ప్రపంచంలో మారనిదల్లా మార్పేనని చెప్పినాడు.కాకపోతే ప్రపంచంలోని ప్రతిమార్పు రెండు విరుద్ధశక్తుల ఘర్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మార్క్స్ శాస్త్రీయ నిర్ధారణ చేశాడు. బుద్ధుడు చెప్పిన మార్పుప్రకారం పాత సమాజం మారి కొత్త సమాజం వస్తుందనే అర్థాన్ని బుద్ధుడు చెప్పినట్లుగా మనం అర్థంచేసుకోవచ్చు.

### మానవుని అసలైన లక్ష్యం మానవశక్తుల వికాసం.

ఈ లక్ష్యాన్ని బౌద్ధం మనకు అందిస్తుందనేది నిర్వివాదాంశం.మానవశక్తుల వికాసానికి బౌద్ధం మానసిక నైతికభావాలను పెంపొందించుటలో శ్రద్ధ వహించింది.బుద్ధుడు తన ధర్మాలన్నింటికి నైతికతను ప్రాతిపదికగాతీసుకున్నారు. ఒకరు వంద సంవత్స రాలు బ్రతికి వేల కొలది మూగ జీవులను దేవతలకు బలిచ్చినా,ఇదే ప్రేమతో ఒక్క జీవి ప్రాణాన్ని కాపాడిన ఫలితాన్ని అతనికి ఇవ్వలేవని బౌద్ధధర్మం చెపుతుంది. మనిషిని,అతని చెడు ఆలోచనలు, కుటిల చర్యలు మలినపరుస్తాయి.అంతేగాని కేవలం మాంసా హారం తినడం ద్వారా మలినమైపోదని బౌద్ధం స్పష్టం చేసింది. సరదా కోసం, బలికోసం, యుద్ధం కోసం జరిగే ప్రాణహానిని బౌద్ధం పూర్తిగా నిరాకరించింది.

దొంగత నాన్ని, దోపిడిని బౌద్ధం విషే ధించింది. దోపిడిని వ్యతిరేకించింది. దురాశా పూరితమైన వ్యాపారలాభం, దురాక్రమణ చేసే సామ్రాజ్యవాదం, దొంగతనం, దోపిడీల కొనసాగింపే. తమ వ్యాపార లాభాల కోసం సంపన్న దేశాలు ప్రపంచీకరణను వర్ధమాన పేదదేశాలపై రుద్దోచుకుంటున్నాయి.దీనిని బౌద్ధం ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. కాకపోతే బౌద్ధ దేశాలుగా ఉన్న థాయ్ లాండ్,శ్రీలంకమొదలైన దేశాలు ప్రపంచీకరణ దోపిడిని ప్రతిఘటించకపోవడం శోచనీయం.

### అక్రమ సంబంధాలు అనర్థదాయకం

అక్రమ సంబంధాలు అనర్థదాయకమని బౌద్ధమే గాక అన్ని మతాలు చెప్పినాయి. మత ధర్మాలు ఎంతోఘోషించినా అక్రమ సంబం ధాలు నేడు సర్వవ్యాపితమైపోయాయి. మానవ సంబంధాలన్ని డబ్బు సంబంధాలుగా మారిపోవడమే దీనికి కారణం. పెళ్ళిళ్ళు ప్రేమ,ఆప్యాయత, అనురాగం అనే పునాదులపై కాకుండా కట్నకానుకలు,కుల సంబంధమైన, మతపరమైన పునాదులపైన జరుగుతుండడమే ఈ అక్రమ సంబంధాలకు కారణం. మాన వాళి మనుగడవివాహం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం కోసం భాగస్వామి ఎంపికలో ఆరోగ్యం, ఆలోచన, హృదయస్పందనకు నేడు చోటు లేకుండా పోయింది. స్వాములు, బాబాలు చేసే లైంగిక కార్యకలాపాలు ధర్మ ప్రవర్తకులను నివ్వెర పరుస్తు న్నాయి. ధర్మ మార్గంలో నడిచేవా రందరూ ఆమోద యోగ్యమైన సెక్సును పాటించడం అవసరమని బౌద్ధం చెప్పింది. మత్తు పదార్థాలను సేవించ రాదని చెపుతుంది. బౌద్ధం.భారతదేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పాటించినవారు బౌద్ధులే. నేడు మద్యాన్ని ప్రభుత్వాలే ఒక ఆదాయవనరుగా భావించి విపరీతంగా లక్ష్యాలను నిర్ణయించుకొని మద్యాన్ని విక్రయిసున్నాయి. అలాగే చాలా బౌద్ధదేశాల్లో కూడా మద్యం విక్రయం అపారంగా ఉంది.ఇది ఎంతో విస్మయాన్ని కలిగించే అంశం. బౌద్ధం సమాజానికి, పాలకులకు సమానంగా ఈ ధర్మాన్నిచెప్పింది. సత్యాన్ని విదక్షణతో చెప్పు కాని ఎల్లప్పుడు సత్యాన్నే పలుకు,అమరత్వం కంటే సత్యాన్ని ప్రేమించు.నీకు ప్రమాద కరమైనా ఇతరులకు ప్రయోజనకరంగా వుంటే నిజాన్ని నిర్భయంగా చెప్పు' అని బౌద్ధ ధర్మం చెపుతుంది.మనుధర్మం మాత్రం 'కామ సుఖాల్ని పొందటానికి, బ్రాహ్మణుని రక్షణ కోసం అబద్దాలాడవచ్చని చెప్పింది'. వెయ్యి అబద్ధాలాడైనా వివాహం జరిపించమని చెప్పింది.ఇది నైతిక సూత్రాల ఉల్లంఘనే.

### బౌద్ధంలో లింగ వివక్షకు తావు లేదు

బౌద్ధంలో కుల వివక్షత లేదు, లింగ వివక్షత అసలేలేదు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా చూసింది బౌద్ధం. అలాగే బ్రాహ్మణునికి, చండాలునికి మధ్య ఉన్న తేడాలు కూడా బౌద్ధం చూడలేదు.బుద్ధుడు తాను చెప్పిన ధర్మానికి అనుగుణంగా తన బౌద్ధ సంఘంలోకి అంగులీమాలుడనే భయంకర నేరస్థుడ్ని,చండాల యువకుడుసునీతను,బెస్త వాడైన స్వాతిని,పశువుల కాపరి నందుని, మంగలి ఉపాలిని చేర్చుకున్నాడు. అలాగే నాట్య కళాకారిణి ఆమ్రపాలిని, వ్యభిచారిణి విమలను, బానిసకూతురు పూర్ణను,వేటగాని కుమార్తె రంపాను తన బిక్షుణి సంఘంలో చేర్చుకున్నాడు. బౌద్ధ దేశాల్లో స్త్రీలకు ఎలాంటి ఆంక్షలు లేవు. శ్రీలంకలో స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వాలు చాలాకాలం నుంచే వున్నాయి. థాయిలాండ్ లో స్త్రీలు అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇది బౌద్ధం అందించిచన గొప్ప సుగుణం.మన దేశంలో బౌద్ధ ప్రభావం అంతరించడం వల్ల నిచ్చెనమెట్ల కులవ్యవస్థ,లింగవివక్ష ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### మానవ జీవితం నైతికత

నైతికతకు అసలైన ప్రమాణం మానవ జీవితమే కావాలి. అంతేకాని వేదాల్లో చెప్పినారనో,స్మృతుల్లోచెప్పినారనో,నైతికతను నిర్ణయించరాదని బౌద్ధం చెపుతుంది.బౌద్ధంలో నైతికత వ్యక్తి కేంద్రమైనది. ఆచరణలో దాని ప్రతిఫలం పరోపకారం. ఇతరులను ప్రేమించ టానికి, మనిషికి సహజాతంగా ఉన్న మాన వీయ గుణాన్నిపెంపొందించటానికి నైతికత దోహదం చేస్తుంది. ప్రజ్ఞ,స్వేచ్ఛ, సౌంద ర్యంలో పరిపూర్ణత సాధించటమే మనిషి అంతిమ లక్ష్యం. బౌద్ధంలోని ఆదర్శ మానవత్వం మనిషిలో ఇలాంటి గుణాలను ప్రేరేపిస్తుంది. మనం చనిపోవటం ఖాయం.కాబట్టి తిని తాగి సుఖాలు అనుభవించుదామని భౌతికవాదులైన చార్వాకులుచెప్పేవారని ప్రాచీన గ్రంథాలు చెపుతున్నాయి.ఈ సుఖవాదాన్ని బౌద్ధం తిరస్కరించింది. నియమబద్ధ జీవితం ద్వారానే మనిషి సోమరితనాన్ని, కోపాన్ని, వదలి పెట్టగలడని బౌద్ధం చెపుతుంది. ఆత్మనిగ్రహం వస్తుంది.కోపంనశించి ప్రేమగా వుంటారు. అందరిచేత గౌరవింపబడతారు. ప్రపంచం ఏర్పడిన నాటి నుండి ప్రతిదీ ఒక పరిణామక్రమంలో జరిగింది. వానరుడు వరుడుగా మారే క్రమంలో మనిషి తనలోని జంతు లక్షణాలను ఒక్కొక్కదాన్ని వదులు కుంటూ వైతికతను జీవన సూత్రంగా చేసుకున్నాడు.సమాజంలోమంచి పనులు చేయడం ద్వారా దుఃఖవిముక్తి పొందడానికి మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని బౌద్ధం చెప్పుతుంది.



### బుద్ధుడు సత్యానుసారం

బుద్ధుడు చెప్పిన కొన్ని సత్యాలసారం ప్రపంచంలో కనిపించే విషయాలను ఉన్నది ఉన్నట్లుగా చూడాలి.మన స్వంత ఆలోచనలను చొప్పించరాదు,ఆపాదించరాదు.దీనినే మనం వస్తుగత పద్ధతి అని అంటాం.స్వీయమానసిక ధోరణి పనికిరాదు.శాస్త్రీయ ఆలోచనకు ఇది తొలి మెట్టు. ప్రకృతిలోని ప్రతిదీ వివిధ కారణాల ద్వారాలనే ఆస్థిత్వంలోకి వస్తుంది.ఇది కార్యాకరణ సంబంధాన్ని తెలియజేస్తుంది. హేతువాద భావాలకు ఇది ప్రాతిపదిక. ప్రపంచంలోని ప్రతి వస్తువు మార్పు చెందక తప్పదు. దీనిని మార్క్స్ కొంత మార్పు చేశాడు. వస్తువులోని మార్పు అంతర్గత,బాహ్య ఘర్షణ కారణాల వలన జరుగుతుందన్నాడు.జీవాత్మ పరమాత్మ అనేవి లేవు. ఇవి కేవలం భావాలలో ఉన్నవే తప్ప వాస్తవం కాదు. అజ్ఞానం (అవిద్య) కారణంగానే ప్రజలంతా శారీరక మానసిక దు:ఖాలు అనుభవిస్తున్నారు.ఏదో దానంతటదే జరుగదు.ప్రతి మార్పు మరొకదానితో పరస్పర సంబంధం కలిగి ఉంటుంది.ఐన్ స్టీన్ సాపేక్షతాసిద్ధాంతం దీనిని ధృవపరుస్తోంది.

### బుద్ధుడి మార్గాలు....


బుద్ధుడు మనిషి ప్రవర్తనను నియంత్రించుకోవడానికి ఎనిమిది మార్గాలను వివరించాడు.అవన్ని పూర్తిగానైతికత మీద ఆధారపడినవే.ఈ మార్గాలతో పాటు ధ్యానాన్ని ప్రవేశపెట్టాడు బుద్ధుడు.దీనిని విపస్సన ధ్యానం అంటారు.ఈ ధ్యానం అతీంద్రియ శక్తులను సాధించేందుకు కాదు.మన ఆలోచనలను సంకల్పం ద్వారా ప్రవర్తనను క్రమబద్ధం చేసు కోవచ్చు. అందువల్ల బౌద్ధంలో ధ్యానానికి ప్రముఖ స్థానం ఉంది.బుద్ధుడు తాను చెప్పినవే సత్యాలుగా తీసుకోవాలని చెప్పలేదు.ఎవరికి వారు తమ అనుభవం ద్వారాసత్యాన్ని గ్రహించాల న్నాడు. ప్రపంచం శాశ్వతమా ? అశా శ్వతమా ? విశ్వం పరిమితమా ? అపరి మితమా ? లాంటి ప్రశ్నలు మన జీవనయానానికి ఏమాత్రం తోడ్పడవన్నాడు. ఆనాటి సమాజానికి బుద్ధుడు చెప్పింది సరి పోయింది. కాకపోతే విశ్వం గురించి ఏర్పడిన ప్రశ్నలతోనే మానవ విజ్ఞానం,మేధస్సు వికసించింది.సమాజానికి శక్తినిచ్చే న్యాయం, సహనం, ప్రేమ,మైత్రి దయ సోదరభావం మొదలైన గుణాలను అలవర్చుకోవాలని బుద్ధుడు చెప్పాడు.

### బౌద్ధం ఒక మతం కాదు...

బౌద్ధం ఒక మతం కాదు.అదొక జీవన విధానం.ఇందులో రెండు పద్ధతులున్నాయి. ఒకటి గృహస్తుగా బౌద్ధాన్ని పాటించడం. మరొకటి బిక్షువుగా మారి బౌద్ధాన్ని పాటించడం. గృహస్తు పంచశీల పాటించాలి. బిక్షువు పంచశీల,అష్టాంగ మార్గాలు పాటించాలి. బౌద్ధం పలాయనవాదం కాదు. నిరాశా వాదం అంతకంటే కాదు. ఇది కోరి కలను త్యజించమంటుంది.అంటే అభివృద్ధిని ఆపేయమని చెప్పినట్లు కాదు.కొన్ని నియమాలను పాటించడం ద్వారా జీవనాన్ని గడపమంటుంది.అంతే.మనిషి తన్ను తాను ప్రజాకోట చేసుకోవడానికి, తనపై తాను అదుపు సాధించుకోవడానికి అనువైన ధర్మం బౌద్ధ ధర్మం.

**-డా.ఓర్సు రాయలింగు**
**9849446027**

# వాడుక భాషా ఉద్యమ పితామహుడు
## గిడుగు వెంకట రామమూర్తి



గిడుగు వెంకట రామ మూర్తి 29 ఆగస్టు 1863,22 జనవరి 1940 తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు,భాషా శాస్త్రవేత్త,బహుభాషా ప్రవీణుడు, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతు వాది. గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి,నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహ నీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్య మానికి మూలపురుషుడు. వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు.గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండి తులకే పరిమితమైన సాహిత్యసృష్టి, సృజనాత్మక శక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. గిడుగు రామ్మూర్తి గారి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం" గా జరుపు కుంటున్నాము.

### తొలి జీవితం

గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగష్టు 29 వ తేదీ శ్రీకాకుళానికి ఉత్తరాన ఇరవైమైళ్ళ దూరంలో ముఖలింగ క్షేత్రం దగ్గర ఉన్న పర్వతాలపేట అనే గ్రామంలో జన్మిం చారు. ఆయన తండ్రి వీర్రాజు,తల్లి వెంకమ్మ. వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో సముద్దారు (రివెన్యూ అధికారి)గా పనిచేస్తుండేవారు. 1875 దాకా ప్రాథమిక విద్య ఆ ఊళ్ళోనే సాగింది. తండ్రి చోడవరం బదిలీ అయ్యి అక్కడే విష జ్వరంతో 1875 లోనే చని పోయారు. విజయ నగరంలో మేనమామ గారి ఇంట్లో ఉంటూ రామమూర్తి మహారాజావారి ఇంగ్లీషు పాఠశాలలో ప్రవేశించి 1875 మొదలు 1880 వరకు విజయనగరంలో గడిపారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణు లయ్యారు.ఆ రోజుల్లో గురజాడ అప్పా రావు రామమూర్తికి సహాధ్యాయి. ఆ ఏడే రామ మూర్తికి పెండ్లి అయింది.1880లో ముప్పై రూపాయల జీతం మీద పర్లాకిమిడి రాజావారి స్కూల్లో ఫస్టుఫారంలో చరిత్ర బోధించే అధ్యా పకులైనారు. సంసారబాధ్యత (తల్లి, ఇద్దరు చెల్లెళ్ళు) రామమూర్తి పై బడింది. ప్రైవేటుగా చదివి 1886 లో ఎఫ్.ఏ.,1894లో బి.ఏ.మొదటి రెండు భాగాలు (చరిత్ర తప్ప) ప్యాసయ్యారు. 1896లో మూడోభాగం ప్యాసై పట్టం పుచ్చుకున్నారు. ఇంగ్లీషు,సంస్కృతాలు గాక, ప్రధాన పాఠ్యాంశంగా చరిత్ర తీసుకుని రాష్ట్రం లో మొదటి తరగతిలో,రెండోర్యాంకులో ఉత్తీర్ణులయ్యారు.రాజావారి ఉన్నత పాఠశాల కళాశాల అయింది.అప్పుడు అతనికి కళాశాల తరగతులకు పాఠాలు చెప్పే యోగ్యత వచ్చింది.

### సవర భాష పాండిత్యం

ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవర భాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవ హర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నారు.ఈ పరిశ్రమ చాలా ఏళ్ళు జరిగింది. సవరభాషలో పుస్తకాలు వ్రాసి సొంత డబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913 లో "రావు బహదూర్" బిరుదు ఇచ్చారు. భాషా శాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చు కొన్నారు. ముప్పై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాక రణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931 లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938 లోను అచ్చువేశారు.1934లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్ని ఇచ్చి గౌరవించింది.

"సవర" దక్షిణ ముండా భాష. మన దేశంలో మొట్టమొదట ముండా ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించినవాడు గిడుగు రామమూర్తి.ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబంలో ఒక శాఖ ముండాభాషలు. ఆర్యభాషా వ్యవహర్తలు మన దేశానికి రాక ముందు (క్రీ.పూ. 15వ శతాబ్ది) నుంచి వీళ్ళు మనదేశంలో స్థిరపడ్డారు.వీరిని "శబరు" లనే ఆదిమజాతిగా ఐతరేయ బ్రాహ్మణం (క్రీ.పూ. 7వ శతాబ్ది) లో పేర్కొన్నారు.

### శాసనాల అధ్యయనం

హైస్కూల్లో చరిత్రపాఠం చెప్పేరోజుల్లోనే దగ్గరలో ఉన్న ముఖలింగ దేవాలయాల్లో ఉన్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని చది వారు. విషయపరిశోధన చేసి వాటి ఆధారంగా ఎన్నో చారిత్రకాంశాలు, ముఖ్యంగా గాంగ వంశీయుల గురించి రామమూర్తి ఇంగ్లీషులో ప్రామాణికవ్యాసాలు వ్రాసి ఇండి యన్ ఆంటిక్వారీ లోనూ, మద్రాస్ లిటరేచర్ అండ్ సైన్స్ సొసైటీ జనరల్స్ లోనూ ప్రచురించారు.1911లో గిడుగు 30 ఏళ్ళ సర్వీసు పూర్తికాగానే అధ్యాపకపదవి నుంచి స్వచ్ఛందంగా రిటైరయ్యారు.అంతకు కొద్ది సంవత్సరాల ముందే ఆధునికాంధ్ర భాషా సంస్కరణ వైపు అతని దృష్టి మళ్ళింది.

### వ్యక్తిత్వం

రామమూర్తికి చిన్నప్పటినుంచి విద్యాసక్తి, కార్యదీక్ష, సత్యాన్వేషణ ప్రధాన లక్షణాలు. సవరలు, హరిజనులు అంటరాని జనాలని అప్పటి సంఘం అంటుండే ఆ కాలంలోనే, అతను సవర విద్యార్థులకు తన ఇంట్లోనే బస ఏర్పరచి, భోజనం పెట్టేవారు.1930 లలో ఒడిషా ఏర్పడనున్నప్పుడు, పర్లాకిమిడి రాజా తన పర్లాకిమిడి తాలూకా అంతటిని ఒడిషా రాష్ట్రంలో చేర్పించడానికి ప్రయత్నించినపుడు, తెలుగువారికి నాయకునిగా రామమూర్తి నిలిచి ప్రతిఘటించారు. ఆ తాలూకాలో చాలా భాగాన్ని, పర్లాకిమిడి పట్టణాన్ని ప్రభుత్వం అక్ర మంగా ఒడిషాలో చేర్చడంవల్ల, తెలుగువారికి అన్యాయం జరిగిందని తెలియజేస్తూ అతడు 1936లో ఒడిషా రాష్ట్ర ప్రారంభోత్సవం జరిగే దినం ఉదయమే పర్లాకిమిడిలో ఉండడానికి ఇష్టపడక,వెంటనే రాజమహేంద్రవరం వచ్చి అక్కడే తన శేషజీవితాన్ని గడిపారు.ఆయన పట్టుదలకు ఇది ఒక గొప్ప నిదర్శనం. గిడుగుకు తెలుగు భాషకు మేలు జరగాలన్నదే తప్ప వ్యక్తిగతంగా తనకు పేరు రావాలన్న ఆలోచన, పట్టింపు ఉండేవి కాదు.ఒక వ్యాకరణంలో గిడుగును ప్రస్తావించకుండా అతని రచనలోని భాగాలు వాడుకున్నారని భావరాజు వెంకట కృష్ణారావు బాధపడితే "అక్షరాలు కనిపెట్టినవాడి పేరెవరికైనా తెలుసునా? అట్లాగే నా పేరు తెలిస్తే నేం, తెలియక పోతేనేం?" అని గిడుగు రామ్మూర్తి ఓదారుస్తూ జవాబిచ్చారు.

### వచనభాష సంస్కరణోద్యమం

1907లో జె.ఏ.యేట్స్ అనే ఇంగ్లీషుదొర ఉత్తర కోస్తా జిల్లాలకు స్కూళ్ళ ఇన్స్పెక్టర్‌గా వచ్చారు.చిన్న తరగతుల్లో తెలుగు పండితులు పాఠాలు చెప్పే పద్ధతి ఆ దొరకు అర్థం కాలేదు.ప్రజలు వ్యవహరించే భాష, పుస్తకాల భాష మధ్య ఎందుకు తేడాలు ఉన్నాయి అన్నది అతని ముఖ్య సమస్య.అంతకు ముందు తమిళదేశంలోనూ అదే సమస్య అతనిని వేధించింది. విశాఖపట్నంలో ఏ.వి.ఎన్. కళాశాల ప్రిన్సిపాలుగా ఉన్న పి.టి. శ్రీనివాస అయ్యంగారిని అడిగితే ఆయన గురజాడ, గిడుగులు దీనికి సమాధానం చెబుతారని అన్నారు.ఆ విధంగా గిడుగు జీవిత ఉత్తరార్థంలో ఈ విషయాన్ని గురించి గాఢంగా ఆలోచించి తెలుగు విద్యావిధానంలో అన్యాయం జరుగుతున్నదని గుర్తించారు. గురజాడ, గిడుగులు, శ్రీనివాస అయ్యంగారు, యేట్సు ఈ నలుగురి ఆలోచనల వల్ల వ్యావ హారిక భాషోద్యమం ఆరంభమైంది. అప్పటికే ఇంగ్లీషులో భాషాశాస్త్ర గ్రంథాలు చదివిన గిడుగు ప్రతి యేడూ జరిగే అధ్యాపక సదస్సుల్లో జీవద్భాష ప్రాధాన్యత గురించి ఉపన్యాసాలు ఇచ్చారు.1906 నుండి 1940 వరకు గిడుగు రామమూర్తి కృషి అంతా తెలుగు భాషా సేవకే. యేట్స్ ప్రోత్సాహంతో శిష్టజన వ్యావహారిక తెలుగు భాషను గ్రంథరచనకు గ్రాహ్యమైందిగా చేయడానికి అత్యంత కృషి చేసి కృతకృత్యులయ్యారు. వీరేశలింగం పంతులు ఊతం కూడా ఇతనికి లభించింది. 1919,20 ల మధ్య వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కొరకు 'తెలుగు' అనే మాసపత్రిక నడిపారు. వ్యావహారిక భాషను ప్రతిఘటించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభ 1925 తణుకులో నాలుగు గంటలపాటు ప్రసంగించి గ్రంథాల్లోని ప్రయోగాల్ని ఎత్తి చూపి తన వాదానికి అనుకూలంగా సమితిని తీర్మానింప జేసారు "గిడుగు". సాహితీ సమితి, నవ్య సాహిత్య పరిషత్తు మొదలైన సంస్థలు కూడా గిడుగు వాదాన్ని బల పరచాయి. స్కూలు కాలేజీ పుస్తకాల్లో గ్రాంథిక భాషే పాతుకు పోయింది.కొన్నిటిలో వీరేశ లింగం ప్రతిపాదించిన సరళ గ్రాంథికం కూడా వచ్చింది. గిడుగు రామమూర్తి ఊరూరా ఉపన్యా సాలిస్తూ గ్రాంథికంలో ఏ రచయితా నిర్దుష్టంగా వ్రాయలేదని నిరూపించారు. 1919లో గిడుగు "తెలుగు" అనే మాస పత్రికను స్థాపించి తన శాస్త్రీయ వ్యాసా లతో, ఉప న్యాస పాఠాలతో అవిశ్రాం తంగా పోరాటం సాగించారు. కాని ఆ పత్రిక ఒక ఏడాది మాత్రమే నడిచింది. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, తల్లావఝుల శివశంకరశాస్త్రి, వీరేశలింగం, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, వజల చినసీతారామస్వామి శాస్త్రి మొదలైన కవులు,పండితులు వ్యావహారిక భాషావాదం వైపు మొగ్గ చూపారు.1919 ఫిబ్రవరి 28 న రాజమహేంద్రవరంలో కందుకూరి వీరేశలింగం అధ్యక్షుడుగా,గిడుగు కార్యదర్శిగా "వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం" స్థాపించారు.1933 లో గిడుగు రామమూర్తి సప్తతి మహోత్సవం ఆయన అభిమానులు, శిష్యులు రాజమహేంద్రవరంలో బ్రహ్మాం డంగా జరిపారు. తెలికచెర్ల వెంకట రత్నం సంపాదకుడుగా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన 46 పరిశోధక వ్యాసాలతో "వ్యాస సంగ్రహం" అనే ఉద్గ్రం థాన్ని ఆయనకు సమర్పించారు.1924 లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు ఆధికారికంగా వ్యావహారిక భాషా నిషేధాన్ని ఎత్తివేసింది.1936 లో నవ్యసాహిత్య పరిషత్తు అనే సంస్థను ఆధునికులు స్థాపించి సృజనాత్మక రచనల్లో శిష్టవ్యావహారికాన్ని ప్రోత్సహించే "ప్రతిభ" అనే సాహిత్యపత్రికను ప్రచురించారు. 1937లో తాపీ ధర్మారావు సంపాదకుడుగా "జన వాణి" అనే పత్రిక కేవలం ఆధునిక ప్రమాణ భాషలోనే వార్తలు,సంపాదకీయాలు వ్రాయటం మొదలుపెట్టింది.గిడుగు రామ మూర్తి 1940 జనవరి 15వ తేదీన ప్రజామిత్ర కార్యా లయంలో పత్రికాసంపాదకులను సంబో ధిస్తూ చేసిన తన తుదివిన్నపంలో వ్యావహారిక భాషా వ్యాప్తికి చాలా సంతృప్తి పొందారు.

# ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన ఆయన తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఆయన తన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఈయనను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఈయనకు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఈయన్ని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఈయన సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్లి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్లికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు.తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లి లో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట హైస్కూలు రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలు లో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీ లో చేరాడు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో




దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యాడు.

ఆదర్శ జీవనం: కేవలం ఆయన పార్లమెంటు సభ్యుడుగా ఉన్నంత కాలం మన దేశ పార్లమెంటు లో సైకిల్ స్టాండు ఉండేది. పార్లమెంటు సమావేశాలకు ఆయన సైకిలు మీదే వెళ్ళేవాడు. ఆయనతో పాటే ఆ స్టాండు కు కాలం చెల్లింది. తాను ఎక్కడికి వెళ్ళినా, తన సామాను తానే మోసుకొనేవాడు.తన బట్టలు తానే ఉతుక్కునేవాడు.ఆయన నిరాడంబర జీవితానికి ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు.

# ఉచిత దంత వైద్య శిబిరం

**హైమత్ గూడా నీలగిరి వార్త ప్రతినిధి**

దంత సమస్యలతో వచ్చిన రోగులకు పూర్తిగా ఉచిత వైద్యం అందించారు. అవసరమైన అందరికీ కూడా ఉచితంగా చేశారు. తీవ్రమైన దంత వ్యాధులు ఉన్నవారికి తదుపరి చికిత్సపై 20% తగ్గింపు ప్రకటించారు. ఈ క్యాంప్‌ను నిర్వహించిన స్మితం డెంటల్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఎం. సంజయ్ బాలు మాట్లాడుతూ, "పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన దంత చికిత్స అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం. అలాగే దంత వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం కూడా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమం డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుడు, 19వ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీ కైరంకొండ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జరిగింది. అలాగే దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ శ్రీ వెంకట్ రెడ్డి అనుమతి, సహకారం అందించడం వల్ల కార్యక్రమం సాఫీగా సాగి విజయవంతమైంది. ఈ చొరవకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ స్మితం డెంటల్ హాస్పిటల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి

**-గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తాను**

**- సర్పంచ్ అభ్యర్థి మేనేపల్లి శివప్రసాద్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలం ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రచారంలో దూసుకుపోతున్న యువ నాయకుడు మేనేపల్లి శివప్రసాద్ను కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు గ్రామంలో అన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు వీధి దీపాలు అండర్ డ్రైనేజ్ మోరీలను అదేవిధంగా గ్రామంలో యువతకు సంక్షేమ పథకాలను తీసుకొచ్చి విద్య వైద్యం గురించి కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు నేటి సమాజంలో యువతను రాజకీయాల్లో మెరుగుపరిస్తే గ్రామాలను అభివృద్ధి చేయడానికి ముందంజలో ఉంటామని పేర్కొన్నారు లేదా కొన్ని సంవత్సరాలుగా గ్రామం గురించి ప్రతి సమస్యకు ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తున్నానని అదేవిధంగా గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు ప్రతి ఒక్కరుని ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే మీ అందరి వెంట ఉండి మీ తమ్ముడు లాగా ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి



తీసుకువెళ్లి గ్రామాన్ని మండలంలోని ఉన్నత స్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి సర్పంచి గెలిపించాలని మేనేపల్లి శివప్రసాద్ గుర్తుకు కత్తెర గుర్తు అని పేర్కొన్నారు ప్రతి అన్నలు అక్కలు



పెద్దలందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.

# ధర్నాచౌక్ వద్ద బోయ మహాధర్నా కి బయలుదేరిన మియాపూర్ బిజెపి శ్రేణులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే బోయ మహా ధర్నా కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లిన బిజెపి పార్టీ శ్రేణులు. మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ నండి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు జిల్లా ఎస్సీ మోర్చా విజయేందర్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు ఆకుల మహేష్, గుండె గణేష్ ముదిరాజ్, శివారెడ్డి కుమారస్వామి, పారానంది నాగులు, పట్టాభిరామ్, రామ కృష్ణారెడ్డి, రెడ్డమ్మ ప్రభాకర్, డి నాగేశ్వర రావు డి ప్రసాద్, చోటురామ్ అనిల్, మహేష్ యాదవ్ వెంకట్ , మియా పూర్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య, కొంచెం శివరాజ్, మన్నె సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు జాజి రావు శీను , కోడెల ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మైనార్టీ అధ్యక్షుడు రూరా సింగ్ మహిళా అధ్యక్షురాలు మాధురి,



డివిజన్ నాయకులు ముఖేష్ గౌడ్, డేవిడ్, ఏసుబాబు , అప్పారావు ప్రసన్న, జాజీ రావు రాము, హరి, అభి, సోను రాహుల్, వినోద్, బబ్బులు, పవన్, సునీల్ ,రోహిత్ దుర్గ, వెంకట్, చందు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కట్ల చంద్ర శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిభిరంలో పాల్గొన్న అయాజ్ అహ్మద్ ఖాన్..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు , అభిమానుల మధ్య వేముకుంట గౌతమి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి వారి జన్మ దిన ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ యువ డైనమిక్ నాయకుడు కట్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నిర్వహించిన రక్త దాన శిభిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ మొహమ్మద్ ఖాన్, హరికిషన్, అలీ అహ్మద్ ఖాన్, చంద్రమౌళి,మహమ్మద్ హనీఫ్, కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 9న కుత్బుల్లాపూర్ సూరారంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మూడవ మహాసభలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా మూడవ మహాసభలను ఈనెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు కుత్బుల్లాపూర్ సూరారంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆహ్వాన కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇంటి స్థలాలు, జిల్లా కమిటీ ఏర్పాటు, హెల్త్ స్కీమ్, ప్రమాద బీమా, అక్రిడేషన్ కార్డులు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి టీడబ్ల్యూజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఆహ్వాన కమిటీ సభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, యావపురం రవి, కందునూరి నాగరాజుగౌడ్, కట్టెల మల్లేశం, గడ్డమీద అశోక్, గుండబోయిన వేణు తదితరులు మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులందరూ హాజరై జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బి. కె. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరామ కాలనీ లో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పరశురాం గౌడ్ ధర్మారెడ్డి రాంబాబు గౌడ్ గోపాల్ రెడ్డి చారి పలువురు స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





# ఎట్టకేలకు గొలుసు కట్టు నాలకు విముక్తి కల్పించిన హైడ్రా

**- స్పందించిన హైడ్రా కి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మదీనగూడ చందానగర్ ప్రాంతం లో ఉన్న గంగారం చెరువు పుట్టుకకు కారణం అయిన గొలుసు కట్టు నాలా కబ్జాకు గురైన విషయం స్థానికులు సంబంధిత స్థానిక అధికారులకు తెలిపినప్పటికి దానిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం తో స్థానికులు మీడియా దృష్టికి తీసుకురావడం తో ,వివిధ పత్రికల్లో ప్రచురించినప్పటికీ స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించారు. ఈ శ్రీ చైతన్య కబ్జా చేసిన నాలా విషయాన్ని పలు పత్రికలు కథనాలు రాసి హైడ్రా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం తో హైడ్రా విచారణ చేపట్టి గొలుసు కట్టు నాలా అక్రమం అని తేలడం తో వెంటనే చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు ఎట్టకేలకు గొలుసు కట్టు నాలా పూర్వ స్థితికి తీసుకువస్తున్న హైడ్రా అధికారులపై స్థానికులు, ప్రజా సంక్షేమ సంఘాలు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి

**- ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు తో కలిసి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పౌష్టికాహారం సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం గుడ్డు అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీఒక్కరూ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదయాలను మతసామరస్యానికి ప్రతీకగా అభివృద్ధి పరుస్తాం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నూతనంగా నిర్మించిన మస్జిద్ - ఈ - మెహబూబున్నిస బేగం మెహబూబా అక్తారి మస్జిద్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్నీ వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా ప్రార్థన మందిరాలను నిర్మించుకునేలా స్థలాన్ని కేటాయింపచేస్తూ అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం మస్జిద్ లో ప్రారంభోత్సవ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణా యాదవ్, సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ నయ్యర్ సాబ్, ఎండీ.రాహత్ అలీ, షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.



# వినూత్న హాస్పటల్ లో గ్యాస్ట్రో, న్యూరో హెల్త్ క్యాంపు

**- ప్రారంభించిన రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పట్టణంలోని వినూత్న హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉర్లుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో, న్యూరో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి సామాజిక బాధ్యతగల వ్యక్తి కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువస్తాయని చెప్పారు. ముఖ్యంగా గ్యాస్ట్రో, న్యూరో వంటి కీలక విభాగాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని, తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫివుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుగు వెం



కన్న, జ్యోతి కరుణాకర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, యాట వెంకన్న, వల్దాసు దేవేందర్, డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ వుదయ్, అడ్వకేట్ మాజి కౌన్సిలర్ వూర గాయత్రి, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ నూతన గృహప్రవేశం ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు సుధాకర్ పివిసి డైరెక్టర్ మీలా వాసుదేవ్, మాజీ కౌన్సిలర్ కక్కిరే ని శ్రీనివాస్ గుప్త, వాసవి క్లబ్ సభ్యులు, వ్యాపారులు హాజరయ్యారు.



# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ను సన్మానించిన కోర్ కమిటీ

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలఅభివృద్ధికి 6 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**- పూర్వ విద్యార్థుల ప్రక్షాణా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కోర్ కమిటీ**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం క్యాంపు కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దేవరకొండ పర్యటనలో విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కళాశాల అభివృద్ధి కోసం నిధులు అడగడంతో 6 కోట్ల రూపాయలను అభివృద్ధికి మంజూరు చేయించడానికి కృషిచేసిన ఎమ్మెల్యేను కోర్ కమిటీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చక్కటి విద్యను అందించేటువంటి కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తాను (దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ )సైతం ఇదే కళాశాలలో విద్యను అభ్యసించిన విషయాన్ని ముఖ్యమంత్రి వివరించి, ఆ పిదప మాజీ ఎంపీ సూదిని జైపాల్ రెడ్డి చదివిన కళాశాలగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినారని ఎమ్మెల్యే అయిదు




కోట్లు మంజూరు చేయమని చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు 6 కోట్లు మంజూరుచేయడం జరిగిందని తెలిపారు. అందుకు పూర్వ విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాది శ్రీశైలం దేవస్థానం ట్రస్టు మెంబర్ చిలివేరు కాశీనాథ్, దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ ,లాలూ నాయక్ రమావత్, ఇల్లందుల శ్రవణ్ కుమార్, బండారు కొండయ్య, గాజుల రాజేష్ లు కృతజ్ఞతలు తెలియజేశారు .వీరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి కాంగ్రెస్ లో చేరుతున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేతృత్వంలోడింది మండలంలోని జేత్య తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ లచ్చిరామ్, మూడావత్ కర్ణాకర్ తో పాటు 10కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని,అందుకే ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టుగా తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు,కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, దేవరకొండ అధ్యక్షులు వైయస్ కర్ణాకర్,మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,నాయకులు సేవ్య, తుల్ఛ్య,పవన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 9 బీఆర్ఎస్ కు పండుగ రోజు

**- కేసీఆర్ దీక్ష ఫలించి కేంద్రం ప్రత్యేక తెలంగాణ ప్రకటించిన రోజు**

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలను విజయవంతం చేయాలి**

**- మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల - లింగయ్యయాదవ్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నవంబర్ 29న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహరదీక్ష పూని కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ప్రాణాలను పనంగా పెట్టి కేంద్రం మెడలు వంచడంతో డిసెంబర్ 9న ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేసిన రోజు బీ ఆర్ ఎస్ కు పండుగ రోజని మాజీ రాజ్యసభ సబ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 9ని సూర్యాపేట జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు పండుగలా జరుపుకోవాలని ఘనమైన వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా డిసెంబర్ 9న జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసి గులాబి బెలూన్లు గాలిలోకి ఎగురవేయడం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు నివాలులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రుల్లో, రహదారుల వెంట పేదలకు పండ్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ఎవరి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా,స్వతంత్రంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ/ డిసెంబర్ 7 / నీలగిరి వార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక గ్రామాలైనటువంటి తడకమళ్ళ, తక్కెలపాడు, యాదగిరి పల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛగా స్వతంత్రంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఎస్పీ రాజశేఖర్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, రూరల్ ఎస్సై మలికంటి లక్ష్మయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.






# కొండమల్లేపల్లి దేవాలయం నందు అయ్యప్ప మండల పూజ మహోత్సవం

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర, అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవం రెండు రోజులపాటు కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం రోజున అభిషేకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి పదునెట్టం బడి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. దీంతో దేవాలయ ప్రాంగణం అంతా అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. 18 మెట్లపై పూలు, పండ్లు, కళశాలు ఉంచి జ్యోతులు వెలిగించారు. లక్ష్మీ కలశం వేలం పాట లో కట్ట వెంకట్ రెడ్డి దక్కించుకున్నారు. అదేవిధంగా పడి బోడ కుమార్ వెలిగించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన భక్తులకు అల్పాహారం దేరం జయప్రకాష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, పూజారులు పాల గణపతి శర్మ, సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ, దేరం దృత్విక్ శర్మ, అయ్యప్ప స్వాములు ఎర్రమద గోవర్ధన్ రెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, వర్కాల పాండు, కుంభం యాదగిరి గౌడ్, రావుల సతీష్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ గెలిపించాలి

**- ఫార్మా కంపెనీ కి అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ని ఓడించాలని విస్తృత ప్రచారం - మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం**

**గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 7:**

గట్టుపల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అవ్వారి శ్రీనివాస్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం ఆదివారం చేపట్టిన ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ప్రదాన అంశంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఫార్మా అనుమతులు ఎవరిచ్చారో.. గుర్తు చేసుకోవాలని.. గతంలో సర్పంచిగా ఉన్న ఇప్పుడు పోటీ చేసిన అభ్యర్థి నామని జగన్నాథం డబ్బులకు అమ్ముడుపోయి ప్రజల ప్రాణాలు తీసే ఫార్మా కంపెనీకి ఎందుకు అనుమతి ఇచ్చారో ఓట్లు అడగడానికి వచ్చిన వారిని నిలదీసి అడగాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో జగన్నాధాన్ని మళ్లీ గెలిపిస్తే తక్షణమే ఫార్మా కంపెనీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఫార్మా కంపెనీని ఇక్కడి నుండి తరిమి కొట్టాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన అవ్వారి శ్రీనివాసుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే జరిగిన అభివృద్దే తప్ప... కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనాలో ఒక్క అభివృద్ధి జరగలేదన్నారు.ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి పూర్ణకుంభం ప్రతిమ అందజేసిన - ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దేవరకొండలో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సభకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో తయారు చేయించిన చారిత్రక ఖిల్లా దుర్గం గత వెలమరాజుల నిర్మాణ చరిత్రకు ప్రతిబింబంగా నిలిచిన పూర్ణకుంభ ప్రతిమను ఆహ్వాన పూర్వకంగా జ్ఞాపికగా ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డికి మంత్రులు జిల్లా కలెక్టర్ అధికారులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యమంత్రి కి అందజేశారు. ముఖ్యమంత్రి సైతం పూర్ణకుంభ ప్రతిమ అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.



# ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను దేవరకొండ పట్టణంలోని మునిసిపాలిటీలో ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం జరిగిన ఈ ముఖ్యమంత్రి కి సభ విజయవంతానికి కృషిచేసి ముఖ్యమంత్రిచే వరాల జల్లులు కురిపించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎస్ సిరాజ్ ఖాన్, జాల నరసింహారెడ్డి ,హనుమంతు వెంకటేష్ గౌడ్ ,మారపాకుల సురేష్ గౌడ్ ,తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# నిజాయితీతో పోగొట్టుకున్న ఐఫోన్ ని తిరిగి ఇచ్చిన సాదిక్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోనియా అనే మహిళ తన ఫ్యామిలీతో నయిమ్ నగర్ ఏరియాలో షాపింగ్ కొరకు బైక్ పై వెళుతూ తన బ్యాగుతో పాటు తన 60,000 విలువ గల ఐ ఫోన్ ని పోగొట్టుకొనగా, రంగు బార్ దగ్గర పంచర్ షాప్ నడిపే సాదిక్ కు ఫోన్ దొరకగా, వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సి ఐ గ సమక్షంలో అట్టి మహిళా కు అప్పగించినాడు. సాదిక్ నిజాయితీ కి పోలీసులు అభినందనలు తెలిపారు.




# పారిశుద్ధ్య కార్మికులకు స్వేటర్లు అందజేసిన వైరా పోలీసులు

**నీలగిరి వార్త వైరా:**

మండలం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న 40 మంది కార్మికులకు తెల్లవారుజామున పారిశుద్ధ్య వీధుల్లోశుభ్రం చేయడానికి వెళ్లే సమయంలో చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న 40 మంది కార్మికులకు వైరా పోలీసుల ఆధ్వర్యంలో 40 మంది కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై పుష్పాల రామరావు మాట్లాడుతూ. నగరాన్ని పరి శుభ్రంగా , ఉంచడంతో ఈ కార్మికులకు ముఖ్యపాత్ర, ముఖ్యంగా మహిళ కార్మికుల సేవలు అసమాన్యమని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా ఈ స్వేటర్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.



# మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం తో -ఎల్ వి భాస్కర్ పౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ భేటీ

- వాడి వేడి రాజకీయ అంశాలపై చర్చ
- బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు మద్దతు తెలిపిన భాస్కర్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 7:**

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో దృష్ట్యా బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం నివాసంలో ఈ ఎల్ భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్ పర్సన్ భాస్కర్ తో ఆదివారం భేటీ అయ్యారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ఇరువురి మధ్య రాజకీయ అంశాలపై చర్చించారు. గట్టుప్పల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీహార అభ్యర్థులకు ఈ ఎల్బీ ఫౌండేషన్ పూర్తిగా మద్దతిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం, విద్య వైద్యం సేవాభావాలతో ఆ ఫౌండేషన్ ముందుకు వెళుతుందని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్, మాజీ ఎంపిటిసి చెరిపెల్లి భాస్కర్. టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి చంద్రయ్య, బిపిఎల్ గౌడ్,చిలుకూరి అంజయ్య, చెరిపెల్లి కృష్ణ, నారనీ వెంకటేష్ బండమీది కిరణ్, గోరిగే శంకర్, సుప్రీమ్,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లను భయపడితే క్రిమినల్ కేసులు తప్పవు - ఎస్సై"బి ప్రవీణ్ కుమార్ "

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 7**



మునగాల:ఈనెల 14న జరగబోయే పోలింగ్ సందర్భంగా ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా గ్రామాలలో భద్రత పెంచామన్నారు. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా మండల ప్రజలను ఎస్సై కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో మండల వ్యాప్తంగా పోలింగ్ నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల ప్రజలను కోరారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి

- ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక.
- ఏ ఐ ఎఫ్ డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి ఆదివారం వరంగల్ జిల్లా ఓంకార్ భవనం లో ఏ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) జన్ను రమేష్ అధ్యక్షతన జిల్లా విస్తృత సాయి సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు ఈ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పదవిని తన దగ్గర పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు అదేవిధంగా గురుకుల పాఠశాలలో అనేక మంది విద్యార్థులు చనిపోతున్నప్పటికీ కూడా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి అనేది లేదని అన్నారు అదేవిధంగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థుల పైన దురాచారాలు జరుగుతున్నాయని అన్నారు విద్యార్థులకు కనీసం రక్షణ లేకుండా ఉందని అన్నారు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు మూత్రశాలలు లేవని మండిపడ్డారు ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ లు ఎన్నికయ్యారు జిల్లా ఉపాధ్యక్షులు నితిన్ మహేష్ జగన్ సహాయ కార్యదర్శులు మార్త నాగరాజు ఇస్లావత్ కళ్యాణ్ రాకేష్ విష్ణువర్ధన్ జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్ సాయికృష్ణ అన్వేష్ వినేషు పవన్ సన్నీ బిందు అజయ్




కుమార్ వినయ్ కుమార్ లు ఎన్నికయ్యారు.

# ఆర్.ఎస్.ఎస్ జేష్ఠ కార్యకర్త కీ. శే. రేవాజీ రేవా కోటేశ్వరరావు కుటుంబాన్ని

- పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీ ఇటీవల అకాల మరణం చెందిన కీ.శే. ఆర్.ఎస్.ఎస్ జేష్ఠ కార్యకర్త రేవాజీ రేవా కోటేశ్వరరావు చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం వారి గురించి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ తొలి తరం స్వయం సేవక్ అయిన రేవాజీ లేరనే వార్త చాల బాధించింది. సంఘ్ విస్తరణ కోసం గత 65 సంవత్సరాలుగా ఎనలేని కృషి చేసారు. స్థానిక మహబూబియా హైస్కూల్లో హిందీ పండిట్ గా పనిచేస్తూ వరంగల్ డాక్టర్స్ కాలనీలో స్థిరపడ్డారు. మొదట్లో సూర్యాపేటలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహ గా, బౌద్ధిక్ ప్రముఖ్ గా, విభాగ్ కార్యవాహగా, విభాగ్ సంఘచాలక్ గా, ప్రాంత సహ కార్యవాహగా, ప్రాంత కార్యకారిణి సభ్యులుగా పనిచేశారు. ప్రతి శనివారం సాయంత్రం పాఠశాల నుండి నేరుగా గ్రామాలకు పర్యటనకు వెళ్లి అక్కడి శాఖల్లో పాల్గొని తిరిగి సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చేవారు. 1975లో ఇందిర ప్రభుత్వం



విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆయన వరంగల్ జిల్లాలో అజ్ఞాతంలో ఉండి పలు ఉద్యమాలను నిర్వహించారు. అదేవిధంగా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో జరిగిన రామ జన్మభూమి ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు.

# మొదటి విడత ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లాలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికలకు అన్ని విధాల సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఈనెల 11వ తేదీన జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి పర్వతగిరి మండలాల్లో జరిగే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల పోలింగ్ కౌంటింగ్, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్కు ముందస్తు ఏర్పాట్లయినా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, బస్సు పోలీసు బందోబస్తు ఫోటో ఓటర్స్ స్లిప్పుల పంపిణీ ఈనెల 8వ




తేదీలోగా పూర్తి కావాలన్నారు.ప్రతి మండలానికి రెండు హరిత పోలింగ్ కేంద్రాలు ఉండేటట్లు చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఇబ్బంది లేకుండా విని యోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్, ర్యాంపులు, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలను ముందుగానే పరిశీలించాలని చెప్పారు.పోలింగ్ రోజున ప్రతి స్థాయిలో సమన్వయం పటిష్టంగా ఉండాలని, ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతం, పారదర్శకత, సమర్థతకు కట్టుబడి సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి డిపిఓ కల్పన, మండల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు ఎంపిడిఓ లు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మిన జోసఫ్ సంస్మరణ సభలో తమ్మినేని, నున్నా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 7:**

అనేక రుగ్మతలతో కూడిన ప్రస్తుత దోపిడి సమాజ మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మినవాడు కామ్రేడ్ ఇనుపనూరి జోసఫ్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక మంచికంటి భవనంలో బీవీకే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఇనుపనూరి జోసఫ్ సంస్మరణ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. కామ్రేడ్ జోసెఫ్ మార్క్సిస్టు సైద్ధాంతిక విషయాలను అధ్యయనం చేయడంలో, వాటిని నిత్య జీవిత కార్యాచరణకు అన్వయించడంలో తగిన క్రమశిక్షణను పాటించేవారని కొనియాడారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పటికీ ఆయన ఒక మంచి మార్క్సిస్టు ప్రచారకుడిగా కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుండి రిటైర్ అయిన తర్వాత అనేక సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ,ఆదివారం మీకోసం కమిటీ నిర్వాహకులుగా, స్టడీ సర్కిల్ సభ్యులుగా అనేక రూపాలలో ఆయన సామాజిక సేవా సాంస్కృతిక కార్యకలాపాలులను నిర్వహించారని అన్నారు. జిల్లా కేంద్రంలో 2007వ సంవత్సరం నుండి జరుగుతున్న మార్క్సిస్టు స్టడీసర్కిల్లో ఒక సభ్యుడిగా పాల్గొంటూ, మార్క్సిజం లెనినిజం సైద్ధాంతిక విషయాలను కొత్త తరానికి అందించడం కోసం తపన పడేవారని అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం కామ్రేడ్ జోసెఫ్ కు ఘనంగా నివాళి అర్పిం చారు. ఆయన కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ జోసఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం,ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక ప్రాంతాలలో దశాబ్దాల పాటు టీచర్ గా, లెక్చరర్ గా పనిచేస్తూ అనేక వందల మంది విద్యార్థులకు విద్యాబోధన చేశారని తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో పని చేసే కార్యకర్తలను కామ్రేడ్ జోసఫ్ నిరంతరం ప్రోత్సహించేవారని,వారికి సహకరించేవారిని కొనియాడారు. కెవిపిఎస్, ఆదివారం మీకోసం, బీవీకే లాంటి ప్రజా సంఘాలు,సామాజిక సేవా సంఘాలలో



ఆయన అనేక సేవలు అందించారని తెలిపారు. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాజకీయ శిక్షణా కార్యకలాపాలలో నిరంతరం ఆయన చురుకుగా పాల్గొంటూ యువతరాన్ని ప్రోత్సహించేవారిని తెలిపారు. మార్క్సిస్టు సాహిత్యాన్ని భద్రపరుస్తూ తన చుట్టూ ఉన్న వారికి అందించడంలో ఆయన నిత్యం కృషి చేసే వారిని అన్నారు. పార్టీ పట్ల, పార్టీ సిద్ధాంతం పట్ల కామ్రేడ్ జోసఫ్ సార్ అచంచలమైన విశ్వాసం కలిగి ఉండేవారని కొనియాడారు. ఈ సందర్భంగా జోసఫ్ కు ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పి సోమయ్య, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,మెరుగు సత్యనారాయణ, బండి పద్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్,నందిపాటి మనోహర్,ఎస్ కే మీరా, నాయకులు టిఎల్ నర్సయ్య, ఆర్ ప్రకాష్, హిమబిందు,బి వి కే బాధ్యులు ఎస్కే అఫ్జల్ , వాసిరెడ్డి వీరభద్రం .నాగేశ్వరరావు,తుమ్మల వెంకటరావు, రావు, పురుషోత్తం రావు,కామ్రేడ్ జోసఫ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వేములవాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలు

- స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ సిరిసిల్ల మాస్టర్ వడ్నాల అన్నపూర్ణ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి 14 పథకాలు కైవసం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నందు మహా లింగేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలు జరిగాయి ఇట్టి పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ సిరిసిల్ల మాస్టర్ వడ్నాల అన్నపూర్ణ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి 14 పథకాలు కైవసం చేసుకోవడం జరిగింది బ్రౌన్ బెల్ట్ ఫైట్ విభాగంలో గౌతమ్ ఆనంద్ ప్రథమ బహుమతి బంగారు పతకం అలాగే సబ్ జూనియర్ బ్రౌన్ బెల్ట్ విభాగంలో గౌతమ్ గౌరవ్ ప్రథమ బహుమతి బంగారు పతకం కూన సదంజన్,బంగారు పతకాలు సాధించారు. అలాగే కలర్ బెల్ట్స్ కటా విభాగంలో కూన వైష్ణవి,బంగారు పతకం, గుగ్గిళ్ల రుత్విక బంగారు పతకం, మురళీకృష్ణ బంగారు పతకం, రెహాన్ వెండి పతక,లింగం రుథ్విసా వెండి పథకం, శివన్స్ వెండి పథకం,అక్షర వెండి పథకం, అక్షయ వెండి పథకం,అలాగే వర్షిత్ కాంస్య, వేదాన్ష కాంస్య పథకాలు సాధించడం జరిగింది. పథకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారికి కోచింగ్ ఇచ్చిన మాస్టర్ అన్నపూర్ణ ను స్పార్క్ అకాడమీ ఆఫ్ ఇండియా



గ్రాండ్ మాస్టర్ ఎంఏ హమీద్,ప్రెసిడెంట్ రాజేశం మాస్టర్, యాకుబ్ మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే సమక్షంలో చేరిన మూడపల్లి మాజీ ఉప సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి పుల్కం - రాజేశ్వరి రవి

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్
- గ్రామ అభివృద్ధి కోసం ఏకమైన మూడపల్లి గ్రామస్తులు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ స్థానం జనరల్ మహిళ కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాణాల లావణ్య రవీందర్ రెడ్డి కి గెలుపు లక్ష్యంగా ముందుకు ఎమ్మెల్యే అది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి బాణాల లావణ్య రవీందర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం పోటీ నుండి తప్పుకొని బాణాల లావణ్య రవీందర్ రెడ్డికి మద్దతు ప్రకటించిన పుల్కం రాజేశ్వరి రవి ఇచట కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షార్ట్ తో పూరి గుడిసె దగ్ధం

-కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన పూరి గుడిసె శనివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. 60 వేలు , నగలు నిత్యవసర సరుకులు, గృహపకరణాలు, మంటల్లో కాలిపోయాయని రోడ్డుపై పడ్డామని బాధితులు ఎర్రోళ్ల రాజయ్య,శ్యామల దంపతులు పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక లీడింగ్ ఫైర్ ఫైటర్ రవీందర్ రెడ్డి ప్రమాదం గురించి బాధిత కుటుంబాన్ని అడిగి తెలుసుకుని 1.50 లక్షల రూపాయలు ఆస్తి నష్టం అంచనా వేశారు. ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు వేడుకున్నారు. మానవత్వం చాటుకున్న గ్రామస్తులు పాల్వంచ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ తక్షణమే స్పందించి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిరాశ్రయులైన ఎర్రోళ్ల రాజయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయించి కట్టిస్తామని వారికి ఉండడానికి



స్థానికముగా డబుల్ బెడ్ రూమ్ ఉంచడానికి హామీ ఇచ్చారు. మరియు మాజీ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి 10 వేల రూపాయలు, మాజీ ఉపసర్పంచ్ మల్లెపూల శ్రీకాంత్ గౌడ్ 5000 వేల రూపాయలు,టీ.రాజిరెడ్డి 500 రూపాయలు,సాకలి శివయ్య ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు యువకులు సహాయంతో మంటలను ఆర్పారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలగందుల, బద్దిపల్లి, కమాన్ పూర్ గ్రామల నాయి బ్రాహ్మణ శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గఎన్నికలు ఆదివారం రోజున జరిగాయి.ఇట్టి ఎన్నికల్లోగౌరవ అధ్యక్షులుగా గడ్డం ధనస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘ అధ్యక్షులుగా బోనకుర్తి నాగరాజు , ఉపాధ్యక్షులు అవుదుర్తి రమేష్., జనరల్ సెక్రెటరీ సారంపల్లి శ్రీకాంత్.,గౌరవ సలహాదారులు గడ్డం రామచందర్. కార్యవర్గ సభ్యులు గాలి పెల్లి శివకుమార్.,బోనకుర్తి ఆంజనే యులు.,సింగిరాల రాజేంద్రప్రసాద్.,బోనకుర్తి బలరాం. బోనకుర్తి అనిల్.,సంఘ సభ్యులు - గడ్డం శ్రీహరి.,గడ్డం సిద్ధి రామేశ్వర్ . గడ్డం రాంప్రసాద్.,బోనకుర్తి శివ. బోనకుర్తి మ హేష్ ,బోనకుర్తి బాబు. గడ్డం సాయి మణికాంత్. గడ్డం సృజన్. గడ్డం సాహిత్. గాలి పెల్లి గణేష్. గడ్డం సాయికృష్ణ. అవదుర్తి వివేక్. సింగిరాల వేణు లు ఎన్నికయ్యారు.



# అభివృద్ధికి టూత్ పేస్ట్ గుర్తు - గీట్ల శంకర్ రెడ్డి మీ సేవలో

**నీలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 8 :**

టిటిఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థిగా టూత్ పేస్ట్ గుర్తుతో గీట్ల శంకర్ రెడ్డి బరిలోకి దిగుతున్నారు. గతంలో చేసిన సేవా కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయి."గెలిపిస్తే పంచాయతీ నిధులను పారదర్శకంగా వినియోగిస్తా, అని శంకర్ రెడ్డి హామీ ఇస్తున్నారు.నీటి సమస్య పరిష్కారం: గ్రామంలో ఏటా ఎదురయ్యే తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంగా బోర్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు, సమగ్ర నీటి పథకం అమలు చేస్తానని పేర్కొన్నారు.మౌలిక వసతులు ప్రధాన రహదారుల అభివృద్ధి, సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, ఇంటి నంబర్ల సమస్యల పరిష్కారం - ఇవన్నీ త్వరితగతిన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్య, వృద్ధుల సంక్షేమం: పాఠశాలల్లో బెంచీలు, శానిటేషన్, హెల్త్ క్యాంపులు. వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు అవసరమైన సహాయం నిరంతరం అందిస్తామని తెలిపారు.ప్రజలకు ఆయన విజ్ఞప్తి" టూత్ పేస్ట్ గుర్తు పై ఓటు వేసి, అభివృద్ధికి తోడ్పడండి. మీ సమస్యలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా" అని శంకర్ రెడ్డి అన్నారు.గీట్ల శంకర్ రెడ్డి గ్రామ సేవే లక్ష్యం అని గ్రామ పెద్దలు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు.



# కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి ని కలిసిన బిజెపి నాయకుడుడా. పైడి ఎల్లారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ పైడి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఉదయం కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డిని హైదరాబాద్ లో తన నివాసంలో డా.పైడి ఎల్లారెడ్డి కలిసి..ఎల్లారెడ్డి లో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల పరిస్థితులను వివరించారు. అనంతరం అంతే త్వరలో జరగనున్న ఎంపిటిసి జెడ్పిటిసి పార్టీ గుర్తులపై జరిగే ఎనికల్లో గ్రామ స్థాయిలో ఎన్నికల్లో ఎలా ముందుకు వెల్లలో కేంద్రమంత్రి ఎల్లారెడ్డి కి నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో.. జరుగుతున్న సంక్షేమ పథకాలైనా గ్రామీణ సడక్ యోజన, ముద్రలోన్, రేషన్ బియ్యం లో కేంద్రం వాట, బీమా సౌకర్యాలు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతలు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని పైడి ఎల్లారెడ్డికి సూచించారు.



# కరీంనగర్ కర సేవకులు బండి సంజయ్, గుజ్జ శ్రీనివాస్ లను సన్మానించిన గుగ్గిల్లపు రమేష్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

శౌర్య దినోత్సవం సందర్భంగా నాటి కరీంనగర్ కర సేవకులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లను కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవ సన్మాన గ్రహీతలు నాటి రోజులను గుర్తు చేసుకుని మాట్లాడారు. 06/12/1992న చోటుచేసుకున్న చారిత్రాత్మక ఉద్యమ సంఘటనలో కరీంనగర్‌కు చెందిన నాయకులు కొంతమంది కరసేవకులు ఉద్రిక్త పరిస్థితుల మధ్య భద్రతా వలయాలను దాటి బాబరి నిర్మాణం వద్దకు చేరిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఆ కాలంలో జరిగిన ఘటనలు దేశ రాజకీయ-సామాజిక పరిణామాలపై మహత్తర ప్రభావం చూపాయని , , అప్పటి ఉద్యమంలో పాలుపంచుకున్న వేలాది కరసేవకుల పాత్ర త్యాగాలు మరువలేనిమన్నారు.ఎంతోమంది త్యాగమే ఈరోజు అయోధ్యలో నిలిచిన భవ్య శ్రీ రామ ఆలయ నిర్మాణానికి పునాది అయిందన్నారు.



# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కొత్త దారి:ది ఆధునిక విధానాలతో ఆదాయం, పట్టణ సుందరీకరణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంచుకోవడంలో మరియు పట్టణ సుందరీకరణలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. మున్సిపల్ కమిషనర్ శ్రీ మహేష్ ఆధ్వర్యంలో, కేవలం సాధారణ వనరులపై ఆధారపడకుండా, ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.

**భారీ హోర్డింగ్‌ల ద్వారా అదనపు ఆదాయం!**

మున్సిపాలిటీకి అదనపు ఆదాయం సమకూర్చుకోవడంలో భాగంగా, పట్టణంలోని ప్రధాన రోడ్డు డివైడర్లలో భారీ సైజు హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిర్ణయం మున్సిపాలిటీకి స్థిరమైన, ఆధునిక ఆదాయ మార్గాన్ని తెరిచింది. కమిషనర్ మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది సమష్టి కృషి ఫలితంగా, ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఈ చర్య ఉపకరిస్తుంది.

**ఎమ్మెల్యే, అధికారుల సమన్వయం: అభివృద్ధికి మూలం**

ఎల్లారెడ్డి అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన స్థానిక ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సహకారంతో, మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగవంతమైంది. మున్సిపల్ కమిషనర్ మహేష్ ఎల్లారెడ్డి సుందరీకరణ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను నిరంతరం ఎమ్మెల్యేకు పంపి స్తున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ వీటిని వెంటనే ఆమోదిస్తూ, అభివృద్ధి పనులకు కావా



ల్సిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఒకవైపు నాయకుడు ఎమ్మెల్యే, మరోవైపు చురుకైన అధికారులు... ఈ అద్భుతమైన సమన్వయంతోనే ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోంది." పట్టణ అభివృద్ధి మరియు సౌకర్యాలను మెరుగుపరచడం కోసం తీసుకుంటున్న ఈ ఆధునిక నిర్ణయాలు, ఎల్లారెడ్డిని త్వరలోనే ఆదర్శ మున్సిపాలిటీగా నిలపడానికి దోహదపడతాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంచలనం సృష్టించిన కాయితి తండా: సర్పంచ్, ఉప సర్పంచ్ సహా వార్డు సభ్యులు ఏకగ్రీవం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

**ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులు:**

-సర్పంచ్: జరుప్ల నాజీ బాయి- ఉప సర్పంచ్: మంజ వెంకట్రావుగాంధారి మండలం పరిధిలోని కాయితి తండా గ్రామం ఏకగ్రీవ నిర్ణయం ద్వారా ఆదర్శంగా నిలిచింది. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలనే సంకల్పంతో సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులతో పాటు వార్డు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నిర్ణయం గ్రామస్తుల ఐక్యతకు, పరిణతి చెందిన రాజకీయ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# శ్రీ శివ సాయి ధామం సేవా సమితి సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : సాయం చిన్నదే అయినప్పటికీ సేవ భావంతో అందరికీ సహాయ పడాలనే ఆలోచనతో శివ సాయి దామం సేవాసమితి పనిచేస్తుందని అధ్యక్షులు కసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) నందు సిబ్బంది అవసరార్థం, శ్రీ శివ సాయి దామం సేవా సమితి ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ ఫ్రీజర్ ను అందించారు. ఈ సందర్భంగా శివ సాయి దామం సేవా సమితి అధ్యక్షులు కసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సహాయం అనేది అనంతప్రాయమని, సమాజంలో అవసరతలను గుర్తించి సేవా భావంతో సహాయ పడాలనే సంకల్పంతో శ్రీ శివ సాయి దామం సేవా సమితి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ శివ సాయి దామం సేవా సమితి సభ్యులు రెడ్డి తాతయ్య బాబు, పరిమి రాజేష్, నగళ్లపాటి శ్రీను, సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఫైర్ ఆఫీసర్ వేణు, శ్రీ శివ సాయి దామం సేవా సమితి సభ్యులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఐటియు 18వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**




కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా విశాఖపట్నంలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర బాబు తూర్పుగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య సిఐటియు కొవ్వూరు కమిటీ కన్వీనర్ బిరా రవి ఆదివారం కొవ్వూరు సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం సుందర్ బాబు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఈ మహాసభలలో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత, స్కీం వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం 26వేలు సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద,కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. జిల్లాలో కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్యతను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభకు తూర్పుగోదావరి జిల్లా నుండి యావత్ కార్మిక వర్గం తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

# తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మెడికల్ కాలేజిలు ప్రవేటికరణ ని వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ లో భాగంగా, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త తలారి వెంకట్రావు ఆదేశాల తో పెద్దేవం గ్రామం లో 7 వార్డులో వైకాపా నాయకులు తోట రామకృష్ణ అద్వర్యం లో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. . ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ల ప్రవేటికరణ ఆపాలి అంటూ వైకాపా నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు,వార్డు మెంబర్ మైలవరపు రాధాకృష్ణ,బూత్ కన్వీనర్ వేము రామారావు,ఇంటి నాగేశ్వరరావు,యువ నాయకులు బట్టు బాలాజీ ఉన్నారు.



# కార్యకర్తకుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతల

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామం లో ఆక్సిడెంట్ లో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంద పోసియ్య కుటుంబంను తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలియజేశారుఈ కార్యక్రమం లో కొప్పాక జవహర్ విజయానంద కుమార్ గ్రామ పెద్దలు జొన్నకూటి నాగేశ్వరరావు చీడీపీ నాగేశ్వరరావు , అవంతి జొన్నకూటి చిన్న నాగేశ్వరరావు , ఆలీసమ్మ పాల్గొన్నారు.



# కోడి పందాల స్థావరంపై పోలీసులు దాడి

**తాళ్లపూడి మండలం తుపాకుల గూడెం గ్రామ శివారులో ఆదివారం-కోడి పందాలు స్థావరాల పై ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యం లో దాడులు నిర్వహించారు.**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కోడి పందాలు జూదం జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం తో తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ సిబ్బంది తో జరిపిన దాడుల్లో 4 వేల 250 రూపాయలు స్వాధీనం చేసుకోగా కోడి పందాలు ఆడుతున్న 4 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 2 కోళ్లు 2 కత్తులను స్వాధీనం చేసుకున్నారు. వారిని తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్య తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ట్రైనింగ్ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్ కానిస్టేబుల్ సురేష్ పణి కుమార్ దాడుల్లో పాల్గొన్నారు



# ఏఎస్ఓల సమస్యల పరిష్కారమే లక్ష్యం ఏపీ ఎస్ఎస్ఎ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఏఎస్ఓ లను మండల స్టాటిస్టికల్ అధికారులు గా మార్చి, ఉప గణాంక అధికారులకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని రాష్ట్ర సంఘం డిమాండ్ వెలగపూడి లో జరిగిన అపెస్సా రాష్ట్ర కార్యవర్గ మొదటి సాదారణ సమావేశం డిమాండ్ చేశారు. సంఘ అధ్యక్షులు బొడ్డేపల్లి మనోహర్ ఆధ్యక్షతన జరిగిన సమావేశములో ప్రధాన కార్యదర్శి జోడాల వెంకట్ సమావేశమును ప్రారంభిస్తూ ఏఎస్ఓ మరియు డి.వై.ఎస్. ఓ ల సమస్యల సాధన కొరకు తీర్మానాలను చేస్తూ సమావేశములో ప్రస్తావించారు. ముఖ్యన్గా డైరెక్టర్ ఛాంబర్ లో ఏ.ఎస్. ఓ పేరును మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ అధికారిగా మార్చమని మరియు డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారిని గెజిటెడ్ చేయమని కోరుతూ రెండు మెమొరాండం లను రాష్ట్ర అధ్యక్షులు మనోహర్,ప్రధాన కార్యదర్శి జోడాల వెంకట్, సహాధ్యక్షులు ఘంటసాల విజయ వెంకటేశ్వర రావు లు అందించారుఅధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ మన సమస్యల నే అజెండా గా దశాబ్దాల నటి సమస్యలన్నీ అలానే ఉన్నాయని, అందరి సహాయ సహకారముతో సాధిస్తాం అని అన్నారు. తదుపరి డైరెక్టర్ గోపాల్ అందరికీ ఆమోదయోగ్యమైన సమస్యలను ఆర్థికేతర విషయాలను ముందస్తు సాధనకు ప్రయత్నం చేద్దాం అని అన్నారు. . ఈ జనరల్ బాడీ సమావేశం నకు రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర అపెస్సా వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సెక్రటరీ లు,ట్రెజరర్ నాగరాజు పాల్గొన్నారు.



# అన్నదాతలకు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు-కొవ్వూరు మండలం మానవత ఆధ్వర్యంలో మానవత డైరెక్టర్లు సుంకవల్లి రమేష్ సహకారంతో మరియు ఆళ్ళ వీర వెంకట సత్యనారాయణ (పెద్దబాబు) సతీ పద్మ తులసి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిదాతృత్వంతో డిసెంబర్ నెలలో జరుపుకోబోతున్న జాతీయ రైతు దినోత్సవాన్ని ముందుగానే చాగల్లు మండలం మార్కొండపాడు సొసైటీ రైతుల సమావేశ హాలునందు జరిగిన చాగల్లు మండల ఆదర్శ రైతులను సుమారు 20 మందిని ఎంపిక చేసి వారిని సత్కరించి సన్మానించడం జరిగింది , అనంతరం చాగల్లు-కొవ్వూరు మానవత తరుపున కొవ్వూరు పట్టణానికి చెందిన నందివాడ గౌరి కుమార్తె విన్నీకి హార్ట్ కంప్లైంట్ వల్ల సర్జరీ చేసి స్టంట్ వేయడం జరిగింది, ఈసమాచారం తాళ్ళపూడి మానవత ట్రజరర్ ఎ.వి.హనుమంతరావు మాష్టారు నుండి రావడం వారు సూచించిన మేరకు విన్నీకి ట్రీట్మెంట్ నిమిత్తం రు.5 వేల రూపాయల చెక్కును ప్రధానం చేయడం జరిగిందని, ఈ అన్నదాతల సత్కార సన్మాన కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి మార్కొండపాడు గ్రామ మానవత కన్వీనర్ ఆలపాటి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.




# ఎమ్మెల్యే మదన్ మోహన్ మార్క్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏకగ్రీవ పర్వం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ప్రజా నాయకత్వ పటిమ, నిరంతర అభివృద్ధి పనులకు నిదర్శనంగా... ఎల్లారెడ్డి నియోజకవర్గం నేడు కొత్త చరిత్రను లిఖిస్తోంది. స్థానిక శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ గారి దార్శనికత, నాయకత్వంలో నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం దిశగా అద్భుతంగా సాగుతున్నాయి.

**అన్ని మండలాల్లో ఏకగ్రీవానికి మొగ్గు!**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేందుకు పర్వం కొనసాగుతోంది. ఇది కేవలం అనుకోకుండా జరిగిన విషయం కాదు, ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనం.

**-నాయకత్వ పటిమ:**

మదన్ మోహన్ నాయకత్వ పటిమ, స్థానిక ప్రజల మధ్య ఆయనకున్న బంధాన్ని ఈ ఏకగ్రీవాలు స్పష్టం చేస్తున్నాయి.

**-అభివృద్ధి ఫలితం:**

గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే ఈ ఏకగ్రీవాలకు ప్రధాన కారణం.దశాబ్దాల వెనుకబాటుతనంపై విజయం!ఎల్లారెడ్డి నియోజకవర్గం గత దశాబ్దాలుగా ఎదుర్కొన్న వెనుకబాటుతనాన్ని, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషి నేడు ముందుకు నడిపిస్తోంది. ఆయన చొరవతో చేపట్టిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గ్రామంలోనూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా ఏకగ్రీవానికి మొగ్గు చూపడం అనేది, నాయకుడు చేపట్టిన అభివృద్ధి పనులకు, ఆయన పారదర్శక పాలనకు ప్రజలు ఇస్తున్న మద్దతుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏకగ్రీవ పర్వం ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# గ్రామీణ రాజకీయంపై కేంద్రం ఫోకస్ కిషన్ రెడ్డితో డా. పైడి ఎల్లారెడ్డి భేటీ!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కేంద్ర మంత్రి శ్రీ జీ. కిషన్ రెడ్డి గ్రామీణ ఎన్నికల వ్యూహాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, డా. పైడి ఎల్లారెడ్డి నేడు ఉదయం హైదరాబాద్లోని కేంద్ర మంత్రి నివాసంలో శ్రీ కిషన్ రెడ్డి గారిని కలిశారు.సర్పంచ్ ఎన్నికల పరిస్థితి, భవిష్యత్ వ్యూహాలుఈ భేటీలో ముఖ్యంగా ఎల్లారెడ్డి ప్రాంతంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రస్తుత పరిస్థితులను డా. పైడి ఎల్లారెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. అనంతరం, త్వరలో జరగనున్న ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికల వంటి పార్టీ గుర్తులపై జరిగే గ్రామ స్థాయి ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి డా. పైడి ఎల్లారెడ్డి కి స్పష్టమైన నిర్దేశం చేశారు.కేంద్ర పథకాల ప్రచారమే విజయ రహస్యం గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు డా. పైడి

**ఎల్లారెడ్డికి కీలకమైన సూచనలు చేశారు:**

-సంక్షేమ పథకాల ప్రచారం: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో అమలు చేస్తున్న ముఖ్యమైన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.
- ముఖ్య పథకాలు:
- గ్రామీణ సడక్ యోజన
- ముద్రా లోన్ పథకాలు
- రేషన్ బియ్యంలో కేంద్రం వాటా
-బీమా సౌకర్యాలు

**కలసికట్టుగా కృషి:**

ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఎల్లారెడ్డికి సూచించారు.డా. పైడి ఎల్లారెడ్డి కేంద్ర మంత్రి నిర్దేశించిన మార్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# రాజేష్ మృతికి కారకులైన ఎస్ఐ సీఐ లపై కేసు పెట్టడంలో నిర్లక్ష్యం విడనాడాలి

**- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు డా.గోవిందు నరేష్ మాదిగ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 07**

మునగాల:ఇటీవల పోలీసుల చిత్రహింస వల్ల ప్రాణాలు కోల్పోయిన కర్ల రాజేష్ సంతాప కార్యక్రమం బరఖాత్ గూడెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్దకనకయ్య మాదిగ అధ్యక్షతనజరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ సాధారణ పౌరుల మీద ఫిర్యాదులు వస్తే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్న పోలీసులు కర్ల లలితమ్మ చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సిఐ ల మీద లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే 20 రోజులు గడుస్తున్న ఎందుకు కేసు నమోదు చేయడం లేదని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల దళిత బిడ్డ రాజేష్ మరణించాడు అని అన్నారు. దళితుల ప్రాణాలు అంటే పోలీసులకు విలువ లేదని అన్నారు. దళితులు పోలీసులను ఎంతో గౌరవిస్తున్నప్పటికీ, పోలీసులు మాత్రం దళితులను చిన్న చూపే చూస్తున్నారని అన్నారు.దళితులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల వివక్షతను పాటిస్తున్నారని అన్నారు. అందువల్ల రాజేష్ ను చిత్రహింసలు పెట్టిన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగంలపై మర్డర్ కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని , వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 22న కోదాడ పట్టణంలో వేలాది మంది దళితులతో కర్ల రాజేష్ సంతాప సభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారని దళితులంతా పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయనేత వేల్పుల సూరన్న ,రాష్ట్ర నేత ఆడెపు నాగార్జున , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ,ఎంఎస్పి రాష్ట్ర నేత ఎర్ర వీరస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కార్యకర్తలు మహిళలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.



# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- సర్పంచ్ అభ్యర్థి బొల్లం ఉమా ఉపేందర్**

**- ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి ఆశీస్సులతో.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 7**

మునగాల: మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామపంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికల్లోపోటీ చేస్తున్న. బిఆర్ఎస్.కాంగ్రెస్ బలపరిచిన.బొల్లం ఉమా ఉపేందర్,మునగాల మండలం జగన్నాధపురం గ్రామం సర్పంచ్ గా పోటీ చేస్తున్న .బొల్లం .ఉమా.ఉపేందర్ . నేను.కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడిగా బాధ్యతలు వహించాను.తరువాత నాకు ఉపసర్పంచ్ ఇస్తానన్నారు అయినా గ్రామ పార్టీ సభ్యులు .మరొకసారి అవకాశం వచ్చినప్పుడు నీకే .సర్పంచి హోదాలో ఉండటంలో అవకాశం ఇస్తానన్నారు. నేను బీసీ.అయినా. అన్ని కులాల మద్దతు నాకు ఉండటంతో నాకు వచ్చిన ఈ అవకాశాన్నిముందుం నడిపిస్తారని..ఉంగరం గుర్తుపైమీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపు

**- బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి దేవి విహార్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ గ్రామాన బిజెపికి ఆదరణ పెరిగిందని అన్నారు. గ్రామాల్లో యువత గ్రామ అభివృద్ధికి ముందుకు వచ్చి బిజెపి అభ్యర్థులుగా సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చి పోటీలో నిలబడ్డారని ఆయన అన్నారు. యువత బిజెపిని కోరుకుంటుందని అన్నారు. సర్పంచులు కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కువ బిజెపికి సంబంధించిన అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రజలు గ్రహిస్తున్నారని అందుకే బిజెపికి ఆదరణ పెరిగిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న నాయకులు స్థానిక సమస్యలపై స్పందించడం లేదన్నారు. ప్రజలు కోరుకున్న సమస్యలను పరిష్కరించినప్పుడే నాయకులు అవుతారన్నారు. నాయకులను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే వారికి సరియైన న్యాయం చేయడంలో నాయకులు విఫలమవుతున్నారని అన్నారు. కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కేకే వై రోడ్డు నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అందువల్లే గత ఎన్ని సంవత్సరాలుగా నిధులు మంజూరైన పనులు సాగడం లేదన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని యువత గ్రహించారని అందుకే బిజెపి కి గ్రామస్థాయిలో ఆదరణ పెరిగిందన్నారు.



# లింగంపేటలో చిరుత పులి సంచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండల కేంద్రంలోని లింగంపేట గ్రామంలో కలల బండ గుట్ట వద్ద లండే సంతోష్ అనే రైతుకు చెందిన జెర్సీ ఆవుని పొలం వద్ద కట్టేయడంతో జెర్సీ ఆవు పైన చిరుత పులి రాత్రి సమయంలో దాడి చేసి చంపింది. అవును వరి పొలంలో కట్టేసి ఉంచామని రాత్రి సమయంలో చిరుత దాడి చేసి చంపిందని రైతు తెలిపాడు. పొలం ఓడ్ల చుట్టూ, చిరుత కాలి వేలిముద్రలు కనిపించాలని తెలిపాడు. మూడు, నాలుగు, సంవత్సరాల పాటు కాపాడుకున్న ఆవును, అలాగే రెండు నెలల పాలు తాగే లేగ దూడ కూడా చనిపోయిన ఆవుకు ఉన్నదని, రైతు తెలిపాడు. అలాగే దీనికి నష్టపరిహారం చెల్లించాలని ఫారెస్ట్ అధికారులకు విన్నపించాడు.చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు. కలల బండ గుట్ట ప్రాంతంలో, చిరుత పులి సంచరిస్తుందని ఆ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు.



# ప్రజా నాయకుడు శీనన్న



**కరీంనగర్ ప్రతినిధి ,నీలగిరి వార్త**

గౌరాపూర్ గ్రామంలో బండ శ్రీనివాస్ రెడ్డి సర్పంచిగా పోటీ చేస్తున్నాడు బ్యాట్ గుర్తు రావటంతో ప్రచారంలో ముందడుగు ఉండి అ ఆట్టాసంగా ముందుకు సాగుతున్న బండ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ఆదరణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి బండ శ్రీనివాస్ రెడ్డి చిన్నప్పటినుండి గ్రామ అభివృద్ధి పట్ల ప్రేమ కలిగిన వ్యక్తిగా ఉన్నాడు. రైతు కుటుంబంలో పుట్టిన అతడికి పల్లె సమస్యలు రైతుల ఇబ్బందులు నీటి కొరత తెలుసుకొని సర్పంచ్ పోటీలో ఉన్నాడు, సేవా కార్యక్రమంలో గ్రామ ప్రజలలో అతని పట్ల నమ్మకం పెరిగింది సర్పంచ్ పదవి కోసం కాదు గౌరాపూర్ పోరు అభివృద్ధి కోసం పోటీ చేస్తున్నాడని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు విని తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ముందుండి నిలబడిన వ్యక్తిగా బండ శ్రీనివాస్ రెడ్డి అంతే కాకుండా గ్రామంలో రోడ్లు మరియు స్ట్రీట్ లైట్లు పాఠశాల అభివృద్ధి నీటి సమస్య లేకుండా అన్నిటిని పరిష్కరిస్తానని ప్రజలకు తెలియజేశారు. 8 మంది వార్డు సభ్యులు కూడా మద్దతు ఇస్తున్నారు.. ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ సర్పంచ్ గా బండ శ్రీనివాసరెడ్డి కావాలని ఆశిస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఐదు గంటల భూమి సొంతంగా ఇస్తానని ప్రజాముకంగా తెలియజేస్తున్నాడు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బండి శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమని గ్రామస్తులు అంటున్నారు. నేను గెలిస్తే హెల్త్ క్యాంపులు మరియు గ్రామ అభివృద్ధి, రోడ్ల మరమ్మత్తులు మరియు గ్రామ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తా ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పథకాలు గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల కోసం కష్టపడతానని గ్రామ ప్రజలకుతెలియజేసిన సర్పంచ్ అభ్యర్థి బండశ్రీనివాస్ రెడ్డి. గ్రామంలో ప్రచారం చేస్తూ ముందుకు వెళుతున్న ప్రజా నాయకులు బండశ్రీనివాస్ రెడ్డి తనతో పాటు బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సర్పంచ్ బరిలో యువ కెరటం భాను ప్రసాద్

**బ్రాహ్మణపల్లి రాజకీయాల్లో కొత్త ఊపు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**



ఎల్లారెడ్డి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి. గ్రామానికి చెందిన యువ నాయకుడు బాధిని భాను ప్రసాద్ ఈసారి సర్పంచ్ బరిలో నిలవడంతో స్థానికుల్లో ఆసక్తి, చర్చలు పెరిగాయి. సాధారణంగా పెద్దలు మాత్రమే ఆధిపత్యం చేసే గ్రామ రాజకీయాలలో ఓ చదువుకున్న యువకుడు నేరుగా ప్రజాపో రులోకి దిగడం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. భాను ప్రసాద్ నామినేషన్ అనం తరం గ్రామ యువతలో ప్రత్యేక ఉత్తేజం కనిపిస్తోంది. ఆయన నాయకత్వాన్ని నమ్మి పెద్ద ఎత్తున యువకులు ప్రచార కార్య క్రమాల్లో భాగస్వామ్యమవుతుండటం గ్రామంలో సందడి పెంచింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి భాను ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, తాను డిగ్రీ వరకు చదువుకున్నానని,సమాజ అవగాహనతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానని తెలిపారు. గ్రామ ప్రజలు ఒక అవకాశం ఇస్తే తమ నమ్మకానికి తగ్గట్లుగా కష్టపడి పని చేసి బ్రాహ్మణపల్లిని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. యువ నాయకత్వం గ్రామాభివృద్ధికి దోహదం చేస్తుందనే విశ్వాసంతో ప్రజలు ఎదురుచూస్తున్న నేపథ్యంలో భాను ప్రసాద్ పోరు గ్రామంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# రంగుల హరివిల్లు నల్ల నేల - మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మస్జీద్ సందర్శనకు అందరు ఆహ్వానితులే అంటూ ఆదివారం మంచిర్యాల జిల్లా రామక్రిష్ణ పూర్ పట్టణంలోని బి - జోన్ మస్జిద్ పెద్దలు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతు సింగరేణి నల్ల నెల సర్వ మతాల ప్రజలు నివాసం ఉంటున్న రంగుల హరివిల్లు అని అన్నారు. పూర్వం సింగరేణి సంస్థలో లక్షకు పైగా కార్మికులు ఉద్యోగులు ఉండే వారని వారందరూ దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సిరుల తల్లి సింగరేణి ఒడిలో చేరారు అని అన్నారు. కాలక్రమేణా ఉద్యోగులు కార్మికులు తగ్గుముఖం పట్టడం ఉద్యోగ విరమణ చేసిన ఎక్కువ మంది వారివారి ప్రాంతాలకు వెళ్లిపోయారని మరికొందరు నగరాల్లో స్థిరపడ్డారని అన్నారు. కులమతాల పై ఏ నాడు కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు తలెత్తలేదని ప్రజలందరూ ప్రేమానురాగాలతో సోదరభావంతో కలిసిమెలిసి ఉండే మానవత్వపు పుట్టినిల్లు నల్ల నేల అని అన్నారు. సమాజంలో ప్రేమ, ఐక్యత, శాంతి మరియు సామరస్య భావాలను పెంపొందించుకోవడానికి మస్జిద్ పెద్దలు హిందూ, క్రైస్తవ ప్రజలను సంతోషంగా ఆహ్వానించి ఆరు వందల మందికి భోజనాలు ఏర్పాటు చేయడం పండుగ వాతావరణం సంతరించుకుంది అని అన్నారు. ఈ సందర్శన కార్యక్రమం వల్ల ఇస్లాం మరియు ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగి మన దేశం యొక్క శ్రేయస్సు మరియు అభివృద్ధి కోసం అందరిని ఒకటి చేస్తుంది అనే ముస్లిం పెద్దల అభిలాష నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ యూసుఫ్, రషీద్, ఆర్.కే.వన్ హుస్సేన్, సుకూర్, గఫూర్, రహీం, టైలర్ రహీం, మోల్సబ్ సుకూర్, మందమర్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసాక్ చోటు, రామక్రిష్ణపూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీనియర్ నాయకులు గండ్ల సమ్మన్న, కార్మిక సంఘం నాయకులు అక్బర్ అలీ, యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# పీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!

ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్లు దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి.2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

# కేఎల్ రాహుల్ నిస్వార్థపరుడు

## సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్

భారత తాత్కలిక వన్డే కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత జట్టులోనే అతను నిస్వార్థపరుడని, జట్టు అవసరాల కోసం ఆడుతాడని తెలిపాడు. వ్యక్తిగత కెరీర్ కోసం కాకుండా జట్టు కోసం ఆడుతాడని కొనియాడాడు. వన్డేల్లో రాహుల్ టాప్-3లో ఆడితే కచ్చితంగా సెంచరీ చేస్తాడని, కానీ అతను జట్టు అవసరాల కోసం మిడిలార్డర్‌లో ఆడుతున్నాడని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి రెండు వన్డేల్లో కేఎల్ రాహుల్ 60(56 బంతుల్లో), రెండో మ్యాచ్2లో 66 నాటౌట్(43 బంతుల్లో) హాఫ్ సెంచరీలతో రాణించాడు. కేఎల్ రాహుల్ గురించి స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన డేల్ స్టెయిన్.. జట్టుకు తగ్గట్లు ఆడే మెచ్యూరిటీ అతనికి ఉందని చెప్పాడు. 'కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసు. ఒకవేళ అతను టాప్-3లో బ్యాటింగ్ దిగితే.. కచ్చితంగా సెంచరీలు సాధించగలడు. కానీ ప్రస్తుతం అతను జట్టు కోసం ఆడుతున్నాడు.మిడిలార్డర్‌లో ఎలాంటి పాత్ర పోషించాలో అతనికి తెలుసు. తొలి వన్డేతో పాటు రెండో వన్డేలోనూ అతను హాఫ్ సెంచరీలు చేశాడు. ఎప్పుడూ తగ్గాలో.. ఎప్పుడు వేగంగా ఆడాలనే విషయంపై అతనికి అవగాహన ఉంది. కెప్టెన్‌గా కూడా రాహుల్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. తొలి వన్డేలో అతను జట్టును విజయపథంలో నడిపించాడు. రెండో మ్యాచ్‌లో జడేజాతో కలిసి దూకుడుగా ఆడాడు. ఫినిషింగ్ పాత్రలో అతను పరిణతితో వ్యవహరిస్తున్నాడు.'అని డేల్ స్టెయిన్ చెప్పుకొచ్చాడు.కేఎల్ రాహుల్ ఇప్పటి వరకు వన్డేల్లో 83 ఇన్నింగ్స్‌ల్లో 49.50 సగటుతో 3128 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, 20 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతను చివరిసారిగా వన్డే ప్రపంచకప్ 2023లో నెదర్లాండ్స్‌పై సెంచరీ చేశాడు. ఆ మ్యాచ్‌లో రాహుల్ కేవలం 64 బంతుల్లోనే 102 పరుగులు సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో కేఎల్ రాహుల్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. రాంచీ వేదికగా తొలి మ్యాచ్ గెలిచిన భారత్.. రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.-




# ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!

పీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని దయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ పక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ దయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్‌సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్‌సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్‌సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ పక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీయులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.




# ఒకే ఏడాదిలో వంద సిక్సర్లు.. టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్..!

భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో చెలరేగి ఆడుతున్న అభి.. ఒకే ఏడాది అత్యధిక సిక్సర్లతో రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ, రోహిత్ వంటి దిగ్గజ భారత క్రికెటర్లకు సాధ్యమవ్వని రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకాశమే హద్దుగా ఆడుతున్న ఈ పంజాబీ లెఫ్ట్ హ్యాండర్ సర్వీసెస్‌పై 3 సిక్సర్లతో ఒకే ఏడాది వంద సిక్సర్ల ఫీట్ నమోదు చేశాడు.ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జెర్సీతో చితక్కొట్టిన అభిషేక్ శర్మ.. టీ20ల్లోనూ తన తడాఖా చూపిస్తున్నాడు. దొరికిన బంతిని దొరికినట్టే స్టాండ్స్‌లోకి పంపే అభి.. ఒక క్యాలండర్ ఇయర్‌లో వంద సిక్సర్లతో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది జింబాబ్వే, శ్రీలంకపై, ఆసియా కప్‌లో మోత మోగించిన ఈ హిట్టర్ .. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదరగొట్టి సెంచరీ కొట్టేశాడు. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 2022లో 68 సిక్సర్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 2023లో శివాలెత్తిపోయిన హిట్‌మ్యాన్ 67 సిక్సర్లతో మూడో ప్లేస్‌లో.. యువకెరటం యశస్వీ జైస్వాల్ నిరుడు 36 సిక్సర్లతో నాలుగో స్థానంలో నిలిచారు.

# డొనాల్డ్ ట్రంప్‌కు శాంతి పురస్కారం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎట్టకేలకు శాంతి పురస్కారం లభించింది. శుక్రవారం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఫిఫా ప్రపంచకప్ 2026 డ్రా కార్యక్రమంలో ట్రంప్‌కు ఫీఫా తొలి శాంతి బహుమతి లభించింది. ఈ టోర్నీలో తొలిసారి 48 జట్లు పోటీపడుతుండగా.. నాలుగేసి చొప్పున 12 గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నీ డ్రా తీయడానికి ముందు ఫీఫా అధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినో ఈ శాంతి బహుమతిని ట్రంప్‌కు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు డొనాల్డ్ ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తోన్నట్లు జియాని తెలిపారు. నెలక్రితమే ఫీఫా ఈ శాంతి బహుమతిని ఆవిష్కరించింది. శాంతి స్థాపన కోసం అసాధారణమైన, విశిష్టమైన చర్యలు తీసుకున్న వ్యక్తులు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసిన వారిని ఈ శాంతి పురస్కారంతో సత్కరిస్తామని అప్పట్లో ఫీఫా ప్రకటించింది. ఫీఫా వరల్డ్ కప్ డ్రా కార్యక్రమం సందర్భంగా దీన్ని వారికి ప్రదానం చేస్తామని అప్పట్లో వెల్లడించింది. ఇందులో భాగంగానే ట్రంప్‌కు తొలి ఫీఫా శాంతి అవార్డ్‌ను ప్రదానం చేసింది. ఈ అవార్డ్ స్వీకరించిన అనంతరం ట్రంప్ మాట్లాడారు. తన జీవితంలోనే ఈ అవార్డ్ అత్యుత్తమమైనదని తెలిపారు. 'నా జీవితంలోనే నాకు దక్కిన అత్యుత్తమమైన గౌరవం ఇది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడాను. ఆ పనికి గుర్తింపుగా ఈ అవార్డ్ దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది మేలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలను ఆపాను. నా జోక్యంతో ఎన్నో యుద్ధాలు ఆగిపోయాయి. కొన్ని యుద్ధాలను ప్రారంభించకముందే ఆపేసాను. సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతాయని భావించిన యుద్ధాలను కూడా ఆగిపోయేలా చేసాను.నేను అధికారంలోకి రాక ముందు అమెరికాలో పరిస్థితులు బాలేవు. ఇప్పుడు ప్రపంచంలో హాటెస్ట్ దేశంగా అమెరికా మారింది. నాకు బహుమతులు అవసరం లేదు. ప్రజల ప్రాణాలే నా తొలి ప్రాధాన్యత.'అని ట్రంప్ చెప్పుకొచ్చాడు. నొబెల్ శాంతి బహుమతిని ఆశించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. అయితే ట్రంప్‌ను సంతోషపరిచేందుకు ఫిఫా శాంతి అవార్డ్‌ను ప్రవేశపెట్టిందనే అభిప్రాయం వ్యక్తమైంది.

# 'హలో ఛాంపియన్.. వేగంగా బౌలింగ్ చెయ్'.. స్మిత్ ఆర్చర్ వాగ్వాదం.. వీడియో..!




యాషెస్ సిరీస్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఆస్ట్రేలియా రెండో విజయంతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. గబ్బాలో జరిగిన పింక్ బాల్ టెస్టు లో ఇంగ్లండ్‌ను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించిన ఆసీస్.. స్వదేశంలో తిరుగులేదని చాటుకుంది. ఇంగ్లండ్, కంగారూ ఆటగాళ్ల కవ్వింపులు.. వాగ్వాదాలు లేకుండా చప్పగా సాగుతున్న యాషెస్‌లో నాలుగో రోజు ఆసక్తికర సంఘటన జరిగింది. ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ పర్యాటక జట్టు ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ మాటల యుద్ధానికి దిగారు. గబ్బా టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 241కే ఆలౌట్ చేసింది ఆస్ట్రేలియా. అనంతరం 65 పరుగుల ఛేదనలో ట్రావిస్ హెడ్ (22), మార్నస్ లబూషేన్ త్వరగానే ఔటయ్యారు. నాలుగో స్థానంలో క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్(23 నాటౌట్) దూకుడుగా ఆడాడు. మరోవైపు అతడిని పెవిలియన్ పంపేందుకు ఆర్చర్ తీవ్రంగా ప్రయత్నించాడు. షార్ట్ పిచ్ బంతులు సంధించిన ఇంగ్లండ్ పేసర్.. చివరకు నోటికి పనిచెప్పాడు. అయితే.. ఆసీస్ సారథి కూడా ఏమాత్రం తగ్గలేదు.అసలేం జరిగిందంటే..స్మిత్‌ను ఔట్ చేసేందుకు ఆర్చర్ షార్ట్ పిచ్ బంతులు విసిరాడు. కానీ, స్మిత్ ఏమాత్రం తడబడలేదు. ఫుల్‌షాట్‌తో బౌండరీ సాధించిన అతడు.. ఆ తర్వాత బంతిని అప్పర్‌కట్ ఆడబోయి మిస్ అయ్యాడు.. అప్పుడు ఆర్చర్ స్మిత్‌ను ఉద్దేశించి నోరుజారాడు. ఇంగ్లండ్ పేసర్ తీరుతో చిర్రెత్తుకొచ్చిన స్మిత్ ఏదీ కలిసిరానప్పుడు వేగంగా బౌలింగ్ చేయొచ్చుగా ఛాంపియన్ అని ఆర్చర్‌కు కౌంటర్ ఇచ్చాడు.అంతేకాదు ఆ తర్వాత రెండు బంతులకు 10 రన్స్ సాధించాడు. మ్యాచ్ పూర్తయ్యా ఆర్చర్‌తో వివాదంపై ప్రశ్నించగా.. అదంతా మైదానంలోనే ముగిసింది. అతడు ఛాంపియన్ బౌలర్ అని జవాబిచ్చాడు స్మిత్. ఇంగ్లండ్, ఆసీస్ మధ్య డిసెంబర్ 17న అడిలైడ్‌లో మూడో టెస్టు జరుగనుంది.



# ఉస్తాద్ భగత్ సింగ్ పవన్ కల్యాణ్ అప్‌డేట్ లుక్

ప్పటికే విడుదలైన పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ లుక్‌ను విడుదల చేశారు. దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ లుక్‌ను విడుదల చేశారు.





## నా హెూటల్ రూంలో ఒక ఆత్మ కనిపించింది: కృతి శెట్టి సంచలన వ్యాఖ్యలు

### కార్తి కొత్త సినిమాలో ఆత్మలతో మాట్లాడే పాత్రలో కృతి శెట్టి

షూటింగ్‌కు ముందు రోజు రాత్రి హెూటల్ గదిలో ఆత్మను చూశానన్న నటిలైట్ వేయగానే పెద్ద శబ్దంతో మాయమైందని వెల్లడిఈ వింత అనుభవం తన పాత్రపై నమ్మకాన్ని పెంచిందని వ్యాఖ్యయువ కథానాయిక కృతి శెట్టి తనకు ఎదురైన ఓ వింత అనుభవాన్ని పంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం కావడానికి సరిగ్గా ముందు రోజు రాత్రి, తన హెూటల్ గదిలో ఒక ఆత్మను చూశానని ఆమె వెల్లడించారు. తమిళ నటుడు కార్తి హీరోగా, నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వా వాత్తియార్' చిత్రంలో కృతి శెట్టి నటిస్తున్నారు.ఈ సినిమాలో ఆమె ఆత్మలతో మాట్లాడే ఒక జిప్సీ యువతి పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర గురించి మాట్లాడుతూ, "ఈ సినిమా షూటింగ్ మొదలవడానికి ముందు రోజు రాత్రి నాకో వింత అనుభవం ఎదురైంది. మా అమ్మతో కలిసి హెూటల్ గదిలో ఉన్నప్పుడు ఒక ఆత్మ రూపాన్ని చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద శబ్దం వచ్చి అది మాయమైంది. ఆ ఆత్మ నాకు సహాయం చేయడానికి వచ్చిందో లేక పాత్ర కోసం నేను చేస్తున్న సాధన వల్ల వచ్చిందో తెలియదు" అని కృతి తెలిపారు.తనకు మొదటి నుంచి ఆత్మలపై నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు. "నేను తుళు సంప్రదాయానికి చెందినదాన్ని. మేము మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వారు ఎప్పుడూ మమ్మల్ని కాపాడుతూ ఉంటారని నమ్ముతాం. ఇప్పుడు ఈ ఘటనతో ఆ నమ్మకం మరింత బలపడింది" అని వివరించారు. ఈ అనుభవం వల్ల సినిమాలో తాను పోషిస్తున్న పాత్రపై మరింత నమ్మకం కలిగిందని, నటనలో అది తనకు బాగా ఉపయోగపడిందని కృతి శెట్టి అన్నారు.ఈ చిత్రంలో కార్తి పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా, సత్యరాజ్, రాజ్ కిరణ్, ఆనంద్ రాజ్, కరుణాకరన్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నా దారి రహదారి అంటున్న నరసింహ..

తలైవా మళ్లీ వచ్చేస్తున్నాడు ఎ 1999లో ప్రేక్షకుల ముందుకొచ్చిన నరసింహ ఇప్పటికీ ఎప్పటికీ ఆల్‌టైం ఫేవరేట్‌గా నిలుస్తుందని.. సినిమాలో వచ్చే డైలాగ్స్ చెప్పేస్తాయి.కాగా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి ఈ మ్యాజిక్‌ను చూడాలనుకునే వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ప్రతీ యాక్టర్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాలుండటం చూస్తూనే ఉంటాం. అయితే ఇండస్ట్రీని షేక్ చేసి ట్రెండ్ చేసిన సినిమాలు అరుదుగా వస్తుంటాయి. అలాంటి ఆణిముత్యాల్లో ఒకటి నరసింహ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం నరసింహ. కేఎస్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో శివాజీ గణేశన్, రమ్యకృష్ణ, సౌందర్య కీలకపాత్రల్లో నటించారు. 1999లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ ఇప్పటికీ ఎప్పటికీ ఆల్‌టైం ఫేవరేట్‌గా నిలుస్తుందని.. సినిమాలో వచ్చే డైలాగ్స్ చెప్పేస్తాయి.

## మెగా ఫ్యాన్స్‌కు మరో ట్రీట్.. వినసొంపైన 'శశిరేఖ' పాట వచ్చేసింది!

మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి రెండో పాట విడుదల'శశిరేఖ' పేరుతో వచ్చిన మెలోడీ సాంగ్ట్రెడిషనల్ లుక్‌లో ఆకట్టుకుంటున్న చిరంజీవి, నయనతారభీమ్స్ స్వరాలు, అనంత శ్రీరామ్ సాహిత్యంమెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి చిత్ర బృందం మరో అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుంచి తాజాగా 'శశిరేఖ' అనే రెండో పాటను విడుదల చేశారు. ఇప్పటికే రిలీజైన 'మీసాల పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన నేపథ్యంలో, రెండో పాటపై నెలకొన్న అంచనాలను అందుకుంటూ ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది.వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ మెలోడీకి భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చారు. ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం పాటకు ప్రాణం పోసింది. ఈ గీతాన్ని భీమ్స్‌తో కలిసి ప్రముఖ ఫోక్ సింగర్ మధుప్రియ ఆలపించారు.భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించగా, ఇందులో చిరంజీవి, నయనతార సంప్రదాయ వస్త్రధారణలో చాలా అందంగా కనిపించారు. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం ది.స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం లో విక్టరీ వెంకటేశ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. కేథరిన్ థ్రెసా మరో కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

